


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 106, పేజీలు - 08

గురువారం, ఆగష్టు 15, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఉచితాలు నిలిపేస్తాం

### - సుప్రీంకోర్టు వార్నింగ్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఆ రాష్ట్రం, ఈ రాష్ట్రం అని తేడా లేదు ఆ పార్టీ, ఈ పార్టీ అనే వ్యత్యాసం అసలే లేదు. అధికారమే పరమావధిగా ఓటర్లను ఆకర్షించేందుకు పార్టీలు పలు హామీలు గుప్పిస్తుంటాయి. తాము అధికారంలోకి వస్తే కొండ మీదున్న కోతిని కూడా తీసుకువస్తామని ఉచితంగా మీ చేతిలో పెడతామంటూ ఓటర్లకు నమ్మబలుకుతుంటాయి. ఇక ఎన్నికలు పూర్తైన తర్వాత చెప్పాల్సింది పనిలేదు ఏరు దాటేదాకా ఓడ మల్లన్న, ఏరు దాటిన తర్వాత బోడ మల్లన్న అనే రకాలే. అయితే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం ఈ ఉచిత పథకాలు అమలవుతూ ఉంటాయి. అది వేరే సంగతి. అయితే ఇంత ఉపోద్ఘాతం ఎందుకంటే ఉచిత పథకాలపై సాక్షాత్తూ సర్వోన్నత న్యాయస్థానమే సీరియస్ అయ్యింది. ఇలా చేస్తే ఉచిత పథకాలను ఆపేస్తామంటూ సుప్రీంకోర్టు మండిపడింది. ఓ భూ వివాదానికి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. సుమారు 60 ఏళ్ల క్రితం ఆక్రమణకు గురైన ఓ భూమి వివాదంపై బుధవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. 60 ఏళ్ల కిందట

6లో ▶



## చంద్రబాబుకు రేవంత్ రెడ్డి అదిరిపోయే షాక్

**విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి తెలంగాణా చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి బృందం తెలంగాణా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తెచ్చాయి. సీఎం రేవంత్ రెడ్డి కాగ్నిజెంట్కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇదే విషయాన్ని వెల్లడించారు. ఈ పర్యటన ద్వారా రూ.31,500 కోట్ల పెట్టుబడులు, 30,750కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.**

- ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి పరోక్ష కామెంట్లు
- తెలంగాణా పారిశ్రామికాభివృద్ధికి ప్లాన్
- మా పోటీ ఏపీతో కాదు ప్రపంచంతోనని స్పష్టం
- ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్న సీఎం
- కాగ్నిజెంట్ ఐదో క్యాంపస్ శంకుస్థాపనలో కామెంట్స్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌తో తమకు ఎలాంటి పోటీ లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ పోటీ పక్క రాష్ట్రాలతో కాదని ప్రపంచంతోనే తమ ప్రధాన పోటీ అని చెప్పుకొచ్చారు. పక్క రాష్ట్రాలైన ఏపీ, తమిళనాడు, కర్ణాటకతో పోటీపడే స్థాయి నుంచి ప్రపంచంతో పోటీపడే స్థాయికి ఎప్పుడో ఎదిగామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచానికి ఏం కావాలన్న ఇచ్చే స్థాయికి తెలంగాణ ఎదిగేలా చేయటమే తన టార్గెట్ అని చెప్పుకొచ్చారు. అందుకోమే ఫ్యూచర్ సిటీని నిర్మించాలని టార్గెట్‌గా పెట్టుకున్నట్టు వివరించారు. ఇప్పటికే హైదరాబాద్‌ను మూడు నగరాలుగా పిలుస్తున్నామని ఇక ఫోర్త్ సిటీగా ఫ్యూచర్ సిటీని డెవలప్

6లో ▶



## అన్ని సేవలూ ఒకే యాప్‌లో

### - చంద్రబాబు సరికొత్త ఆలోచన



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పాలనలో తన మార్కు చూపిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పౌరులకు అందించే సేవలను అన్నింటిని కలిపి ఒక యాప్ రూపంలో తీసుకువచ్చేందుకు ఆలోచనలు చేస్తున్నారు. ఈ మేరకు ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖపై నిర్వహించిన సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. పౌరులకు అవసరమైన వివిధ రకాల సేవలను అందించేందుకు యాప్ రూపకల్పన చేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ఇప్పటికే టాటా సంస్థ ఈ విషయంలో ప్రత్యేక యాప్ రూపొందించిన విషయాన్ని గుర్తుచేసిన చంద్రబాబు ఈ యాప్ కొంతవరకూ మెరుగైన సేవలు అందిస్తోందని అభిప్రాయపడ్డారు. ఏపీ ప్రభుత్వం తరుపున కూడా ఇదే తరహాలో యాప్ రూపకల్పనకు కసరత్తు చేయాలని సూచించారు. మరోవైపు ఏపీలో రిలయన్స్ సంస్థ ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ వర్సిటీ, ఎస్ఆర్ఎం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే

6లో ▶

## 8 నెలల్లో 50 వేల కోట్ల అప్పులా.?

### - కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీసిన కేటీఆర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే 50 వేల కోట్ల రూపాయలు అప్పులు తీసుకురావటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. మార్పు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎప్పుడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 8 నెలల్లోనే 50 వేల కోట్ల అప్పు చేయటమేనా వాళ్లు చెప్పిన మార్పు అని ప్రశ్నించారు. ఒక్క కొత్త ప్రాజెక్ట్ కూడా లేకుండా రూ. 50 వేల కోట్ల రూపాయలు అప్పు తేవాల్సిన అవసరమెమొచ్చిందని నిలదీశారు. 2023 నాటికి రాష్ట్రం 5,900 కోట్ల మిగులు బడ్జెట్ తో ఉంటే 8 నెలల కాలంలో దాన్ని 50 కోట్ల అప్పుగా మార్చేశారని మండిపడ్డారు. రాష్ట్ర సంపద పెంచిన బీఆర్ఎస్ పై అప్పులు, అప్పులు అంటూ తప్పుడు ప్రచారం చేశారన్నారు. అపోహలు, అర్థ సత్యాలను



ప్రచారం చేసి జనాన్ని తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాత్రం అన్ని రికార్డులను బద్దలు కొడుతూ అప్పులు చేయటంలో టాప్ లో నిలుస్తుందన్నారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇదే విధంగా అప్పులు చేసుకుంటూ

6లో ▶

## విశాఖలో విజయం వైసీపీదే

- విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా బొత్స ఏకగ్రీవం
- నామినేషన్ విత్ డ్రా చేసుకున్న షఫీ



విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ఏకగ్రీవం అయ్యారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పార్టీలు అభ్యర్థిని నిలపలేదని తెలిసిందే. ఎన్నికల్లో పోటీ చేయకూడదని కూటమి పార్టీలు నిర్ణయం తీసుకున్నాయి. మరోవైపు స్వతంత్ర అభ్యర్థి షఫీ తన నామినేషన్ ఉపసంహరించుకున్నారని సమాచారం. దాంతో విశాఖ లోకల్ బాడీ ఎమ్మెల్సీగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎన్నిక ఏకగ్రీవమైంది. బొత్సను విజేతగా రిటర్నింగ్ అధికారి రెండు రోజుల్లో ప్రకటించనున్నారు. విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక కోసం మాజీ మంత్రి, వైసీపీ నేత బొత్స సత్యనారాయణ ఆగస్టు 12న నామినేషన్ దాఖలు చేశారు. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తమకు పూర్తి బలం ఉందని వైఎస్సార్ సీపీ మొదట్నుంచీ చెబుతూ వస్తోంది. ఓటు హక్కు

6లో ▶

## తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు గెజిట్ జారీ




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును ఇటీవల అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిన విషయం తెలిసిందే. ఇక, గవర్నర్ ఆమోద ముద్ర కూడా లభించడంతో న్యాయ శాఖ గెజిట్ జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేట్?లో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ యూనివర్సిటీలో 17 కోర్సుల్లో ప్రతి సంవత్సరం 20 వేల మందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ ఏడాది ఆరు కోర్సులతో ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. కాగా, ఈ యూనివర్సిటీకి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తారని సీఎం రేవంత్ అమెరికా పర్యటనలో ప్రకటించారు.

6లో ▶

## మెడలు వంచి విజయం సాధించాం

### - విశాఖలో జగన్

**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** వైసీపీ కేడర్ బలంగా కనిపించటంతో చంద్రబాబులో భయం మొదలైందని మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు. విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాజా పరిణామాల పైన కీలక వ్యాఖ్యలు చేసారు. విశాఖ జిల్లా పార్టీ నేతలతో జగన్ సమావేశమయ్యారు. ప్రతీ ఇంటికీ మనం చేసిన మంచి బతికే ఉందని, మేనిఫెస్టో అమలులో విశ్వసనీయతకు అర్థం చెప్పామన్నారు. బలం లేకపోయినా పోటీ చేద్దామని భావించిన వారి మెడలు వంచి విజయం సాధించామని జగన్ చెప్పుకొచ్చారు.

#### - సాకులు చెప్పలేదు

చంద్రబాబు ఇప్పుడు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నట్లు చిత్రీకరిస్తున్నారని, మన ప్రభుత్వంలోకి వచ్చినప్పుడు చంద్రబాబు చేసిన అప్పులు ఉన్నాయని, వాటికి వడ్డీలు కూడా ఉన్నాయనే విషయాన్ని వైయస్ జగన్ మరోసారి గుర్తు చేశారు. ఆ సమయంలో కోవిడ్‌లాంటి విషమ పరిస్థితులు వచ్చాయన్నారు. ఖర్చులు అనూహ్యంగా పెరిగినప్పుడు ఎలాంటి సాకులు చెప్పలేదని, శ్వేతపత్రాలతో నిందలు మోపే ప్రయత్నం చూపలేదని, కోవిడ్‌ను సాకుగా చూపి ఎగ్గొట్టలేదని జగన్ వివరించారు.

#### - వ్యతిరేకత మొదలు

ఈ రెండున్నర నెలల పాలనలో ఒక ప్రభుత్వం మీద ఇంతటి వ్యతిరేకత ఎప్పుడూ చూడలేదని జగన్ వ్యాఖ్యానించారు. ప్రతి ఇంట్లో కూడా.. వైయస్ జగనే ఉండి ఉంటే వైయస్ఆర్ కాంగ్రెస్

6లో ▶



## చివరి ఆశలూ ఆవిరే

### - వినేశ్ అప్పీలును తిరస్కరించిన కాస్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) వినేశ్ ఫోగట్‌కు భారీ షాక్ తగిలింది. పారిస్ ఒలింపిక్స్‌లో కనీసం తనకు రజత పతకం అన్న ఇవ్వాలిన్న వినేశ్ ఫోగట్ అప్పీల్‌ను కాస్ తిరస్కరించింది. సిల్వర్ ఇవ్వాలన్న వినేశ్ అభ్యర్థనను కాస్ తోసిపుచ్చింది. వంద గ్రాముల అధిక బరువు ఉందంటూ ఒలింపిక్స్ నిర్వహక కమిటీ వినేశ్ ఫోగాట్‌పై నిషేధం విధించింది. దీనిని వినేశ్ కాస్‌లో సవాల్ చేయగా అక్కడ వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. భారత అభిమానుల హృదయం ముక్కలైంది. భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ ఏదో ఒక పతకంతో భారత్‌లో అడుగు పెడుతుందన్న ఆశలు.. నిర్వీర్యమైపోయాయి.



ఒలింపిక్ అనర్హతపై వినేష్ ఫోగట్ చేసిన అప్పీల్‌ను కాస్ తిరస్కరించింది. విశ్వ క్రీడల్లో ఫైనల్‌కు చేరిన తర్వాత తనపై అనర్హత వేటు వేయడంపై భారత స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్‌ను ఆశ్రయించింది. అయితే వినేశ్ ఫోగాట్ అప్పీల్‌ను కాస్ తిరస్కరించిందని భారత ఒలింపిక్

6లో ▶

## ప్రాణత్యాగాలను గుర్తు చేసుకుంటూ...

### - స్వాతంత్ర్య సమరయోధులకు సలాం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) 78వ స్వాతంత్ర సంబరాలను ఘనంగా జరుపుకునేందుకు యావత్ భారత్ దేశం సిద్ధమైంది. తెల్లదొరల పాలనకు చరమగీతం పాడుతూ 1947 ఆగష్టు 15వ తేదీన భరతమాత స్వేచ్ఛావాయువును పీల్చింది. ఈ రోజున ప్రతి ఒక్కరూ స్వేచ్ఛతో ఉన్నారంటే నాడు స్వాతంత్ర్య సంగ్రామంలో

6లో ▶



## కాంగ్రెస్ మార్క్ పాలిటిక్స్

### - తెలంగాణ రాజ్యసభ స్థానానికి అభిషేక్ సింఘ్వీ పేరు ఖరారు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ రాజకీయంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణలో కేకే రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ మను సింఘ్విని ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించింది. తెలంగాణ సీనియర్ నేత కే కేశవరావు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి కూడా

6లో ▶



# ఎందరో అమరుల త్యాగమే నేటి స్వాతంత్ర్య దినోత్సవం



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నాటి ఎంతోమంది సమరయోధుల త్యాగఫలమే నేటి ఈ స్వాతంత్ర్య దినోత్సవం. విభిన్న సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం మన అఖండ భారతదేశం. నా జన్మభూమి.. ఎంత అందమైన దేశము.. నా ఇల్లు అందులోని కమ్మని ప్రదేశము..! సినీ గేయ రచయిత ఆరుద్ర సాహిత్యం ఇది. ఎంత బాగుంది..! నా.. జన్మభూమి... మేరా భారత్ మహాన్..! ఉచ్ఛరించగానే ప్రతి భారతీయుడి ఒళ్ళు పులకరిస్తుంది. ఉత్తేజం ఉరకలేస్తుంది. అలౌకిక భావన పెల్లుబుకుతుంది. ఏ బిడ్డ తన తల్లిని, చెల్లిని నిందిస్తే సహించకుండా తిరగబడతాడో.. మనందరం తల్లిగా భావించే భారతాన్ని భారతమాతను.. ఎవరు అవమానించినా, జాతీయ పతాకాన్ని అవమానించినా, ఏ భారతీయుడు ఊరుకోడు. ఆవేశంతో ఊగిపోతాడు. నరనరానా జీర్ణించుకుపోయిన మన దేశభక్తి భిన్న జాతులను, మతాలను, కులాలను ఒక్కటిగా నిలుపుతోంది. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు మేరా భారత్ మహాన్.. అంటూ నినదిస్తోంది. దేశంలో రక్తసిక్తమైన చరిత్ర పుటలు, కన్నీటి మాటున దాచుకున్న జీవితాలు ఇంకెన్నో ఉన్నాయి. దేశ ప్రజల భవిష్యత్ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టిన ఎందరో మహోన్నత వ్యక్తుల వీర గాథలు మరెన్నో ఉన్నాయి. ప్రపంచానికి సామాన్య, గణిత, భౌతిక, వైద్య శాస్త్రాల పునాదులను పరిచయం చేసింది మన దేశమే అని ఎంతమందికి తెలుసు? ఈజిప్ట, గ్రీకు, మెసొపొటోమియా, రోమ్ మొదలకు ఇరవై ఎనిమిది దేశాలు ప్రపంచంలో నిర్వీర్యం అయి వాటి ఉనికిని కోల్పోయినప్పటికి అత్యంత ప్రాచీన దేశమైన మన భారతదేశం విభిన్న కుల మత వర్గ వర్ణ సంకీర్ణమైనప్పటికి నేటికీ మన సంస్కృతి, ఆచారాలు.. చెక్కుచెదరకుండా సజీవంగా ఉన్నాయి. దీనిని బట్టి మన భారతదేశం ఎంత గొప్పదో మనం అర్థం చేసుకోవాలి. క్రీస్తుపూర్వం 518 సంవత్సరంలో డారియస్‌తో మొదలైన దండయాత్రలు తర్వాత గ్రీకులు, పార్శియులు, పెర్సియన్‌లు, మంగోలులు, మహమ్మదీయులు, మొగలులు, పోర్చుగీసు, ఫ్రెంచ్, బ్రిటిష్ వారి వరకు కొనసాగాయి. ఇప్పటికీ అవకాశం దొరికినప్పుడల్లా చైనా, పాకిస్తాన్ గిల్లికజ్జాలు పెట్టుకుంటూనే ఉంటాయి. మనం ఏ దేశం మీదికి యుద్ధానికి వెళ్లలేదు! మనపై ఈర్ష్య, అసూయలతో ఉన్న దాయాది దేశాలకు బుద్ధి చెప్పకుండా కూడా ఎప్పుడూ లేము. 16వ శతాబ్దం ఈస్ట్ ఇండియా కంపెనీ ద్వారా వ్యాపారం నిమిత్తం వచ్చిన బ్రిటిష్ వారు.. కొద్దికొద్దిగా దేశ భూభాగాన్ని ఆక్రమించుకుంటూ రాజ్యాలను ఆక్రమించుకుని కొన్ని రాజ్యాలను వారి కనుసన్నల్లో నడిచే రాజుల చేతుల్లో పెట్టి సంపూర్ణంగా బ్రిటిష్ సామ్రాజ్యాన్ని స్థాపించారు. అప్పటినుంచి పరాయి పాలనలోకి వెళ్లిన ప్రతి భారతీయుడు భవిష్యత్తు తరాలకు స్వాతంత్ర్య ఆకాంక్షను రగిలిస్తూ స్వాతంత్ర్య అవసరాన్ని వివరిస్తూ రాబోయే తరాలకు దానిని నేర్పుతూ వచ్చారు. నిజానికి మహాత్మాగాంధీ ఒక్కరే స్వాతంత్ర్యాన్ని తెచ్చారు అంటే పొరబడినట్లే. స్వాతంత్ర్య పోరాటం అంటే రెండు శతాబ్దాల సుదీర్ఘ పోరాటం. ఈ పోరాటంలో సుమారు నాలుగు లక్షల 50 వేల మంది బ్రిటిష్ ప్రభుత్వంచే ఉరితీయబడ్డారు. ఇతర శిక్షల ద్వారా మరణించిన వారు అసంఖ్యాకం. మంగళ్ పాండే, ఝాన్సీ లక్ష్మీబాయి, బహదూర్ షా జాఫర్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్, సుఖదేవ్, భగత్ సింగ్, రాజ్ గురు, అల్లూరి సీతారామరాజు, బాలగంగాధర్ తిలక్, లాలాలజపతిరాయ్, మహాత్మా గాంధీ, సరోజినీ నాయుడు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ లాంటి మహానుభావులు ఎందరో వారి యొక్క ప్రాణాలను, కుటుంబాలను లెక్కచేయకుండా, దేశం కోసం తమ సర్వస్వాన్ని త్యజించిన వీరులు ధీరులు. అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమకు బ్రిటిష్ వారు సైతం ఆశ్చర్యచకితులయ్యారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ పౌజు యొక్క కార్యకలాపాలతో బ్రిటిష్ సామ్రాజ్యం వణికిపోయింది. ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ, శాసన ఉల్లంఘన, క్విట్ ఇండియా ఉద్యమాలతో బ్రిటిష్ వారు తలవంచక తప్పలేదు. చివరిగా 1947 ఆగస్టు 15వ తేదీన మన దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం లభించింది.

### తల్లి భరతమాత..

దాస్య శృంఖలాల నుండి విడిపించబడిన రోజే ఈరోజు. స్వాతంత్ర్య దినోత్సవం.. ఈ దేశంలో మనం స్వేచ్ఛ వాయువులు పీల్చుతున్నామంటే దీని వెనక ఎందరో అమర వీరుల, త్యాగధనుల చరిత్ర ఉంది. ఈ స్వాతంత్ర్యం కోట్లాది మంది భారతీయుల దేశభక్తికి నిదర్శనం. ఈ స్వాతంత్ర్యం ఈరోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం మనది కాదు.. ఎంతోమంది వేదన.. రోదన.. కాంక్ష.. ఆకాంక్ష.. లకు ప్రతిఫలం.. మన తల్లి భారతమ్మ స్వేచ్ఛగా కురులు విదిల్చి సగర్వంగా తలపైకెత్తి.. ఆత్మగౌరవంతో నిలబడిన రోజు ఈరోజు.. తల్లి భరతమాత నీకు వేలవేల వందనాలు! ఎత్తైన శిఖరాలు, నదుల సోయగాలు, సెలయేళ్ల గలగల, ఓంకార నాదాలు, ఆకుపచ్చని చేళ్ళు, ఆమని



చందాలు, దానికి ప్రతిబింబం మన దేశం! మనల్ని కాపాడే రక్షణ కవచం మన దేశం. విరబూసిన పూలు నక్షత్రాల తీరు కన్నుల పండువ చేస్తూ గుమగుమలు వెదజల్లుతూ మామిళ్లు, నేరేళ్లు, జామి, నవధాన్యాలు, అందిస్తూ నందనవనాన్ని మించుతుంది మన దేశం.

### ప్రపంచానికి అన్నపూర్ణ మన దేశం!

రంగురంగుల రాళ్ళకి రతనాల భాగ్యానికి కోహినూర్ వజ్రాలకి, కోరుకున్న ముత్యాలకి, వెండి బంగారానికి వెలలేని సంపదలకు నిలయం మన దేశం.. మనల్ని రక్షించే ఆలయం మన దేశం! పట్టు చీరల కాంతులు, పడతుల వయ్యారాలు నవతకు ప్రతిరూపాలు ప్రగతికి కరదీపాలు, నాట్యాల ఖని సంగీతాల ధ్వని మన దేశం! నిత్య వైభోగానికి నిదర్శనం మన దేశం.. వేరు వేరు భాషలు ఎన్నో పలికిస్తూ ప్రతి భాషలో పండితులను సృష్టిస్తూ మనల్ని మురిపించే దేశం మనకెంతో ఇష్టం!

### మనల్ని కాపాడే రక్షణ కవచం మన దేశం!

లలిత కళలకు నిలయం మన దేశం సకల శాస్త్రాలకు ఆధారం. పంచశీల పుట్టింది ఈ చోట.. ప్రణాళికలు వెలిశాయి ఈనాట.. సమతా మమతల సాగరం మన దేశం. సకల సౌభాగ్యాలకు నిలయం మన దేశం! అమ్మ భరతమాత..! ముగ్ధ మనోహర మందార మాల నీ మెడలో అలంకరిస్తాం! జాతి సమైక్యతకు, దేశ భద్రతకు, సార్వభౌమాధికారానికి నిరంతరం పాటు పడతాం! నీ మీద భక్తి శ్రద్ధలతో మా బ్రతుకును కొనసాగిస్తాం! అందుకో ఇవే మా నీరాజనాలు! వందనం.. అభివందనం.. పాదాభివందనం..!

**రచన : డాక్టర్ దాసి నాగరాజు( ఎం.ఏ, ఎం.ఫిల్)**

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి(ఎస్సీ మోర్చా)**

**కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు**

## జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ అడవి శ్రీరాంపూర్ పాఠశాలలోనీ దాతల తో కలిసి టీ షర్ట్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



మంథని ( ప్రశ్న న్యూస్) బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జెడ్పిహెచ్ఎస్ అడవి శ్రీరాంపూర్ పాఠశాలలో దొమ్మటి రాజయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు బహుకరిస్తున్న టీ షర్టు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని టీ షర్టు బహుకరణ చేసినారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు 10/10 రావడానికి కృషి చేయాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో దాతలు మాట్లాడుతూ,, మా నాన్నగారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఏదో ఒక పాఠశాలకు మేము అక్కడున్న అవసరాలను మాకు చాతనైనంత మేరకు చేయడానికి ప్రయత్నిస్తున్నాం, అందులో భాగంగానే అందరూ సమానంగా ఉండాలని ,ఒకే విధమైన యూనిఫామ్ బుధవారం శనివారం కూడా ఉండాలని కోరుకుంటూ ఈ అడవి శ్రీరాంపూర్ పాఠశాలకు ఇవ్వడం జరిగింది అని తెలియజేసినారు. పాఠశాల హెచ్ఎం ఓదెలు అధ్యక్షతన జరిగినటువంటి కార్యక్రమంలో దాతలు దొమ్మటి రవి - రజిత దొమ్మటి వీరయ్య, బ్రజేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్,పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు బాలాజీ ,వాజీబ్, విద్యార్థులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## కన్నాల విద్యార్థులకు టీ షర్ట్స్ డ్రమ్స్ పంపిణీ కార్యక్రమం



మంథని (ప్రశ్న న్యూస్) బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్నాల మంథని మండలంలో విద్యార్థులకు టీషర్ట్స్ పాఠశాలకి డ్రమ్స్ పంపిణీ జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు నలమాసు, హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమాదేవి - సురేష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఎదిగి ఈ పాఠశాలకు, గ్రామానికి, ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలని పేర్కొన్నారు సుమారు 60 మంది విద్యార్థులకు అవసరం అయినా స్కూల్ పేరుతో ప్రింట్ అయిన టీ షర్ట్ లు కన్నాల్లకు చెందిన కావటి భూమయ్య కూతురు బోయిని స్వరూప-సమ్మయ్య సింగపూర్ డొనేట్ చేశారు అలాగే పెంద్రు సుమంత్ రెడ్డి, గుడిసె కేవల్, ఉడుత శ్రీనివాస్, బుదారపు సతీష్ డ్రమ్స్ డొనేట్ చేశారు. ఈ కార్యక్రమానికి అనుసంధానకర్తగా కన్నాల పూర్వ విద్యార్థి శ్రీ కావటి సందీప్ , డా. దొమ్మటి రవి జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ఎక్లాస్పూర్ . వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పొయిల రాజయ్య, పాటు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఏపీ రాజు, రాధిక, సావిత్రి, శ్రీలత, వెంకటేశ్వర్లు, సంపత్ లతో పాటు ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం. మధు, పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకులాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

- పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- గురుకులాలలో ఎక్కడ డార్క్ ఏరియా ఉండకుండా చర్యలు
- విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన ఆహారం వేడి వేడిగా అందించాలి
- రెసిడెన్షియల్ హాస్టల్స్ నిర్వహణ పై రివ్యూ చేసిన
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





మంథని ( ప్రశ్న న్యూస్)జిల్లాలోని రెసిడెన్షియల్ గురుకులాలు సంక్షేమ హాస్టల్లో నిర్వహణ పట్ల సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్సీ ఎస్టీ, బిసి మైనారిటీ సంక్షేమ శాఖలు, విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న సంక్షేమ హాస్టల్, రెసిడెన్షియల్ గురుకులాల, కేజీబీవి నిర్వహణ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత హాస్టల్ వార్డెన్ లు, గురుకులాల ప్రిన్సిపాల్ లతో రివ్యూ నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్షియల్ గురుకులాలో పారిశుద్ధ్య నిర్వహణ, విద్యార్థులకు అందించే ఆహారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ నిరంతర ప్రక్రియ గా ఉండాలని, వర్షా కాలం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈగలు, దోమలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, హాస్టల్ పరిసరాల్లో ఎక్కడ చుక్క నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. గురుకులాల్లో, సంక్షేమ హాస్టల్లో ఎక్కడ డార్క్ ఏరియా ఉండవద్దని, ప్రతి చోట లైట్ ఉండాలని కలెక్టర్ తెలిపారు. త్రాగు నీటి సరఫరా నాణ్యతను పరిశీలించాలని అన్నారు.రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. హాస్టల్స్ పరిసరాలలో ఎక్కడైనా పాములు, తేలు వంటి విషపు జీవాలు సంచారం ఉందా పరిశీలించాలని, ఒక వేళ ఎక్కడైనా విష జీవులను గుర్తిస్తే వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం వైరల్ జ్వరాల వ్యాప్తి అధికంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఏఎన్ఎం ల ద్వారా విద్యార్థులకు అవసరమైన పరీక్షలు నిర్వహించాలని, గురుకులాలలో అవసరమైన మందులు అందుబాటులో పెట్టాలని , వైరల్ జ్వరాలు లక్షణ గల పిల్లలకు వెంటనే వైద్య సహాయం అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహారం తీసుకునే ముందు , బాత్ రూం వినియోగించిన తర్వాత చేతులను విద్యార్థులు తప్పనిసరిగా శుభ్రం చేసుకునేలా చూడాలని కలెక్టర్ సూచించారు. రెసిడెన్షియల్ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ లలో స్టాఫ్ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా వార్డెన్స్ చూడాలని, విద్యార్థులకు అందించే ఆహారం వేడిగా ఎప్పటికప్పుడు తయారు చేసి అందించాలని, నిల్వ ఉంచిన భోజనం పెట్టవద్దని, వంటకు నాణ్యమైన సామాగ్రి , తాజా కూరగాయలను వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రెసిడెన్షియల్ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ లలో ఫుడ్ పాయిజన్ వంటి అవాంఛనీయ ఘటనలు జరిగితే కఠినంగా వ్యవహరిస్తామని, ప్రిన్సిపాల్స్ , హాస్టల్ వార్డెన్ లు బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి ,జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నాగలేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, హాస్టల్ వార్డెన్లు, గురుకులాల ప్రధానోపాధ్యాయులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## దీపాంజలి స్కూల్ ఫర్ ఎక్సెల్లెన్స్ ఇన్ లో అలరించిన కూచిపూడి నృత్యాప్రదర్శన

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** బుధవారం మాదాపూర్ డివిజన్ హైటెక్ సిటీ లో గల కల్చరల్ రిసోర్స్ ట్రైనింగ్ సెంటర్ లో మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ ,సంగీత్ నాటక్ అకాడమీ, దీపాంజలి స్కూల్ ఫర్ ఎక్సెల్లెన్స్ ఇన్ కూచిపూడి వారి ఆధ్వర్యంలో నృత్యాలతో, డప్పు కాళాకారుల నృత్యాలతో హర్ ఘర్ తిరంగా నృత్యాలు ఎంతో ఘనంగా నిర్వహించరు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం అందరూ ముందుకు వస్తూ మన దేశ ఖ్యాతిని పెంచే విధంగా స్వచ్ఛందంగా నిర్వహించడం చాలా గర్వంగా ఉందన్నారు,వికసిత్ భారత్ వైపుగా పరుగులు పెడుతున్న మన దేశ ప్రగతిలో అభివృద్ధిలో మనం కూడా భాగం కావాలని పిలుపునిచ్చారు,మన దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం విద్యార్థులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్, దుండిగల్‌లో పర్యటించిన

# హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్

**కబ్జాలకు గురైన ప్రభుత్వ చెరువులు, కుంటలు పరిశీలన**

**చెరువుల కబ్జా, అక్రమ నిర్మాణాలపై కూల్చివేతలు తప్పవని హెచ్చరిక**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీలలో బుధవారం హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్ సుడిగాలి పర్యటన చేశారు. నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షులు ఆకుల సతీష్‌తో పాటు పలు కాలనీల ప్రజల ఫిర్యాదు మేరకు స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ నిజాంపేట్, దుండిగల్ పరిధిలోని కబ్జాలకు గురైన ప్రభుత్వ చెరువులను, కుంటలను రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. ముందుగా ప్రగతినగర్ సర్వే నెంబర్ 134 ఎర్రకుంట చెరువు నందు అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. అదేవిధంగా నిజాంపేట్ స్ప్రింగ్ వ్యాలీ కాలనీలో నిబంధనలకు వ్యతిరేకంగా ప్రభుత్వ భూముల్లో విల్లాల నిర్మాణాలను పరిశీలించారు. అక్కడ పలువురు విల్లాల కొనుగోలు దారులతో కమిషనర్ రంగనాథ్ మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. స్ప్రింగ్ వ్యాలీలో విల్లాల నిర్మాణాలకు గల పర్మిషన్లు, కబ్జాలపై ఆరా తీశారు. అక్కడి నుండి మల్లంపేట్ సర్వే నెంబర్ 170/1 లో అక్రమ అనుమతులతో లక్ష్మీ శ్రీనివాస కన్స్ట్రక్షన్‌లో జరుగుతున్న విల్లాల నిర్మాణలను, చెరువు నందు ఏడు విల్లాల అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. మల్లంపేట్ నుండి బాచుపల్లి రెడ్డి ల్యాబ్ వరకు మాస్టర్ ప్లాన్‌లో 100 ఫీట్ల రోడ్డుని మల్లంపేట్



వాసులు ఆంజనేయులు ముదిరాజ్ ఫిర్యాదు మేరకు కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. అనంతరం డి. పోచంపల్లి నందు కుడికుంట చెరువులో అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ చెరువుల కబ్జాలకు సంబంధించి పూర్తి నివేదికను అధికారుల వద్ద నుండి తీసుకుని వాటిని పరిశీలిస్తామని, అక్రమాలని తేలితే మాత్రం కూల్చివేతలు చేపడుతామని హెచ్చరించారు. హైడ్రా కమిషనర్ వెంట రెండు మండలాలకు సంబంధించిన మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) ధర్పల్లి నూతన ఎస్ఐ గా రామకృష్ణ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో గల అన్ని గ్రామాలలో ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన డయల్ 100 కు కాల్ చేయాలని తాము వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని అలాగే మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# మద్యం మత్తులో సీఐ కొడుకు వీరంగం



హన్మకొండ(ప్రశ్న న్యూస్) ఖాజీపేట్ పబ్లిక్ స్థలంలో మూత్రం పోయవద్దని చెప్పినందుకు ఏడుగురు మిత్రులతో కలిసి క్యాబ్ డ్రైవర్ పిండి రాజు (37) పై దాడి మంగళవారం తెల్లావారు జామున గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసినట్లు బాధితులు ఆరోపించారు. కాజీపేట్ చౌరస్తాలోని బస్టాండ్ వద్ద ఘటన జరిగినట్లు దెబ్బలకు తట్టుకోలేక పక్కనే ఉన్న బస్టాండ్ లోకి క్యాబ్ డ్రైవర్ పిండి రాజు పరిగెత్తిన వెంటపడి మరీ యువకులు దాడి చేసినట్టు తెలిపారు. అడ్డు వచ్చిన వారిని జేబులలోని పాకెట్ నైఫ్ లతో బెదిరించినట్టు సమాచారం. చేతికి ఉన్న కడియంతో క్యాబ్ డ్రైవర్ తలపై గుద్దడంతో తల పగిలి తీవ్ర రక్తస్రావం జరగడంతో 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి డ్రైవర్లు తోటి డ్రైవర్లు తరలించారు. పక్కన నిలిపి ఉంచిన 3 కార్ల అద్దాలపై గుద్దడంతో పగుళ్లు వచ్చాయని స్టేషన్ కి తరలించిన పోలీసులతోనూ వాగ్వాదంనా తండ్రి సిద్దిపేటలో సీఐ నన్ను ఎవరూ ఏమీ చేయలేరంటూ డ్రైవర్ లను బూతులు తిట్టిన యువకుడు హర్ష. సిద్దిపేట లో పోలీస్ కమిషనర్ లో ఏ ర్ గా పని చేస్తున్న పూర్ణ చందర్ కొడుకు హర్ష సీఐ కొడుకుతో పాటు దాడిలో పాల్గొన్న మరో 6 గురు యువకులు ఒక యువతి ఉన్నట్లు ఘటనపై కాజీపేట పీఎస్ లో రాజు పిర్యాదు చేశారు.

## బోడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో

# పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



గద్వాల(ప్రశ్న న్యూస్) కేంద్రంలోని చింతలపేట 32వ వార్డులో శ్రీ వీరాంజనేయ స్వామి వారి కృపతో బోడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ హాజరై ప్రతిష్టాపన చేసిన బొడ్రాయికి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తమ మొక్కలు తీర్చుకున్నారు ఈ సందర్భంగా గద్వాల ప్రజలందరూ ఆయురోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుడిని వేడుకున్నట్లు అయన తెలిపారు.శ్రీ విరాంజనేయ దేవస్థాన కమిటీ సభ్యులు చైర్మన్ కేశవ్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.కోటేష్ కమ్మరిరాము జగదీష్ గోనెగండ్ల మరియు శ్రీ విరాంజనేయ దేవస్థాన కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభిలాష చిల్డ్రన్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



పోలవరం( ప్రశ్న న్యూస్ )ఏలూరు జిల్లా కొయ్యలగూడెం అభిష చిల్డ్రన్స్ హాస్పటల్ ఓపెనింగ్ కు ముఖ్య అతిధిలుగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు ఈ ఎక్స్ డి సి సి బి టైగర్ కరాటం రాంబాబు పాల్గొన్నారు. పోలవరం ఎమ్మెల్యే ఎన్డీఏ వచ్చి కేవలం 2 నెలలు కాలం లోనే అనేక అభివృద్ధి కార్యక్రమం కు శ్రీకారం చుట్టుంది ఇక్కడ ఏజెన్సీ మండలాల ప్రజలకూ చిల్డ్రన్స్ హాస్పిటల్ రావటం అనేది చాలా మంచి శుభపరిణామం మా ఆహ్వానం మేరకు వచ్చినటువంటి పెద్దలు కరాటం రాంబాబు గోపాలపురం ఎమ్మెల్యే వెంకట్రాజు ప్రత్యేక ధన్యవాదములు మా చేతులు మీదుగా ఇటువంటి కార్యక్రమం చెయించినటువంటి కూటమి నాయకులకు ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ తోట రవి టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీను ఏపూరి సతీష్ సుబ్రహ్మణ్యం తేజ తేజ ఈ ఎక్స్ మొడియం శ్రీనివాస్ ఎన్ డి ఏ నాయకులు పాల్గొన్నారు.

## జోగి రమేష్ కొడుకు ఏమన్నా

# స్వాతంత్ర్యసమరయోధుడా

**విజయవాడ** మాజీ మంత్రి జోగి రమేష్ కొడుకు ఏమన్నా స్వాతంత్ర సమర యోధుడా అని టీడీపీ కార్యదర్శి బుద్దా వెంకన్న ప్రశ్నించారు. అగ్రిగోల్డ్ ఆస్తులను అక్రమంగా కొనుగోలు చేశారు. అందుకే అరెస్టు చేసారు. సిఐడి జప్తు చేసిన ఆస్తులు కొనకూడదు. అక్రమంగా కొన్నారు కనుకే అరెస్టు చేశారని అన్నారు. అరెస్టుపై జోగి రమేష్ స్పందిస్తూ వెనుకబడిన వర్గానికి చెందిన నాయకుడిపై కక్ష సాధింపు అని మాట్లాడుతున్నారు. గతంలో చంద్రబాబు ఇంటిపై దాడికి వచ్చి దౌర్జన్యం చేసినందుకు నీకు మంత్రి పదవి వచ్చింది. జోగి రమేష్ కొడుకు అమెరికా వెళ్లి ఎంఎస్ చదివాడు. ఎంఎస్ అంటే సిఐడి జప్తు చేసిన ఆస్తులు కొనడమా. గౌడ కులస్తుడిని అని చెబుతున్నావు ,ఎంత మంది గౌడ విద్యార్థులను ఎంఎచస్ చదివించావ్? చంద్రబాబు కక్ష సాధించే స్థాయి వ్యక్తివి నువ్ కాదు. అవినీతి చేస్తే చూస్తూ ఊరుకోవాలా?అరెస్టు చేయకుండా వదిలేయాలా? అవినీతి కేసు లో ఉంటే కులాన్ని అడ్డు పెట్టుకోవడం సిగ్గు చేటు. నేను బీసీ వ్యక్తిగా అడుగుతున్న ,జప్తు ఆస్తులు కొనొచ్చా? ఈడి,సిఐడి జప్తు చేసిన ఆస్తులు కొనొచ్చు అని మీ నాయకుడు జగన్ తో చెప్పించు. చంద్రబాబు ఇంటిపై దాడికి వచ్చావనే నీకు మంత్రి పదవి దక్కింది. జగన్ మిమ్మల్ని భస్మాసురుల్ల తయారు చేశాడు. మీ పాపలు పండాయి కనుకనే మీ ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకే పరిమితం చేసారని అన్నారు. మీ ఆస్తులు కోసం బలహీన వర్గాలకు అన్యాయం జరిగింది అని మాట్లాడుతున్నారు. జప్తు ఆస్తులు బలహీన వర్గాలు కొంటారా?కోనొచ్చు అని మీ నాయకుడితో చెప్పించు . పెడన లో నువ్వు చేసిన అవినీతికి నిన్ను అక్కడి నుంచి పెనమలూరు వచ్చావు. రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో తెదేపా అభ్యర్థి నీపై గెలిచారని అన్నారు. బీసీ పిల్లవాడిని పెట్రోల్ పోసి చంపేస్తే అప్పుడు నీకు కులం గుర్తు రాలేదా, కనీసం ఖండించావా. తెదేపా బలహీన వర్గాల నాయకులు ఎంతో మంది వారి కులాలకు గౌరవం తెచ్చారు. నువ్వు కులం గౌరవం తీస్తున్నావు. తప్పులు చేసి కులాన్ని అడ్డుపెట్టుకోవడం సరి కాదు. చంద్రబాబుకు నీ గురించి ఆలోచించే సమయం లేదు. రాష్ట్రంలో జగన్ చేసిన విధ్వంసం ,నుంచి రాష్ట్రాన్ని ఎలా బాగు చేయాలా అని చంద్రబాబు ఆలోచిస్తున్నారని అన్నారు.

## జాతీయ కరాటే పోటీలకు హర్యానా వెళ్లిన

# మంథని షిటోరియు కరాటే విద్యార్థులు



జాతీయ కరాటే పోటీలకు మంథని షిటోరియు కరాటే విద్యార్థులు హర్యానా బయలుదేరి వెళ్లారు. జూలై 14న కరీంనగర్లో కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు, జాతీయస్థాయి ఎంపికలు జరిగినవి. ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో శిక్షకులు, కాయ్ రిఫ్రి కమిషన్ కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా మంథని కి చెందిన జపాన్ షిటోరియు కరాటే అకాడమీ విద్యార్థులు 16, 17 ఇయర్స్ 66 కేజీ గర్ల్స్ కుమితి విభాగంలో మెట్టు హాసిని, 10 ,11 ఇయర్స్ బాయ్స్ కుమితి విభాగంలో బండారి మణికంఠలు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం గోల్డ్ మెడల్స్ సాధించి హర్యానాలోని పంచకుల ఒలంపిక్ భవన్లో ఈనెల 16, 17, 18, 19 తేదీలలో జరగబోయే జాతీయ కరాటే పోటీలకు ఎంపికైయ్యారు.జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులను జపాన్ సిటీ కరాటే అకాడమీ జాతీయ ఉపాధ్యక్షులు పాలకుర్తి పాపయ్య, రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి బి నరేందర్, కోశాధికారి సాయికుమార్, ఇన్స్టక్టర్స్ నాగల్లీ రాకేష్ శివాని లు అభినందించారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన

# సాధించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రహారీ గోడ మరమ్మత్తులకు ప్రతిపాదనలు రూపొందించాలి
- ముత్తారంలో మహిళా సంఘాలచే ఏర్పాటు చేసిన మిల్క్ పార్లర్ ప్రారంభం
- ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలల్లోని తరగతి గదులలో విద్యాబోధనను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థుల ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రహారీ గోడ మరమ్మత్తులకు అవసరమైన అంచనాలను రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు కలెక్టర్ టీ షర్ట్ లు అందజేశారు. ముత్తారం మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద శ్రీ రాజమాత గ్రామ సంఘం ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన శ్రీయాన్ మిల్క్ పార్లర్ ను కలెక్టర్ ప్రారంభించారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు ద్వారా రుణాలు అందజేసి వారి వ్యాపార యూనిట్ల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.జిల్లాలో 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నామని, మహిళా సంఘాలచే మీసేవ కేంద్రాలు ఆహార శుద్ధి కేంద్రాలు, పౌల్ట్రీ యూనిట్ మొదలగు వివిధ వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద లక్షా 90 వేల రుణం తో ముత్తారంలో మిల్క్ పార్లర్ ఏర్పాటు చేశామని, దీనినే సమర్థవంతంగా నిర్వహించుకొని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ మీద తాము నిలవాలని అయన సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ అవకాశాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థిక స్వలంబ సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం ముత్తారం మండలంలో ఖమ్మంపల్లి గ్రామంలో ఇటీవలే ప్రారంభించిన ఇసుక రీచ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, ముత్తారం ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి బి కిరణ్ ,పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.వరలక్ష్మి, ఎడిఎం డి .పద్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో నటుడు విక్రమ్ సందడి



**విశాఖపట్నం** విశాఖలో సినీ నటుడు విక్రమ్ సంద డి చేశారు. తంగలాన్ ప్రమోషన్లో భాగంగా హీరోయిన్ మాళవిక మో హనన్, నిర్మాత జ్ఞానవేల్ రాజాతో మీడియా సమావేశం నిర్వహించా రు. హీరో విక్రమ్ తంగలాన్ తో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమ య్యారు. ఆయన టైటిల్ పాత్రలో నటించిన ఈ పాన్ ఇండియా సిని మాని పా. రంజిత్ తెరకెక్కించారు. నీలం ప్రొడక్షన్స్, స్టూడియో గ్రీన్, జియో స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్, పశుపతి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈనెల 15న విడుదల కానున్న నేపథ్యంలో ప్రచార పర్వాన్ని పరుగులు పెట్టిస్తోం ది చిత్ర బృందం. ఈ క్రమంలోనే వారు విశాఖకు వచ్చారు. స్వాతంత్ర్యానికి పూర్వం కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ జరిగిన వాస్తవ సంఘటనల్ని ఆధారం చేసుకుని ఈ చిత్రం తెరకెక్కించారు.

# రైతుపై ఎలుగుంట్ల దాడి.. తీవ్ర గాయాలు

**కళ్యాణదుర్గం** కళ్యాణదుర్గం మండలం, ఉప్పు వంక గ్రామం లోని అటవీ ప్రాంతం వద్ద రైతు పై రెండు ఎలుగుబంట్లు దాడి చేసాయి.

ఈ దాడిలో రామన్న అనే రైతు తీవ్రంగా గాయపడ్డాడు. తన పొలం లో వ్యవసాయ పనులకు పోతున్న రామన్న పై రెండు ఎలుగుబంట్లు దాడి చెయడం తో రామన్న తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

# వాగులను తలపించిన రోడ్లు

## రహదారిపై వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న జనం

**పుట్టపర్తి** ఉమ్మడి అనంతపురం జిల్లా, పుట్టపర్తి, కొత్తచెరువు మండలాల్లో భారీ వర్షం కురిసింది. వాగులను తలపించిన రోడ్లు రహదారిపై వెళ్లడానికి జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం ప్రారంభమైన తర్వాత తొలిసారి మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. వర్షానికి పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి వద్ద రోడ్డుపై పెద్ద ఎత్తున నీరు చేరడంతో అక్కడ పరిస్థితి మడుగును తలపించేలా ఉంది. తెల్లవారుజామున కురిసిన వర్షానికి ఎనుములపల్లి తో పాటు పుట్టపర్తి లోని ప్రధాన రోడ్లన్నీ వాగులను తలపించాయి. – కొత్తచెరువు మండలం తలమర్ల గ్రామంలో భారీ వర్షానికి వీధులన్నీ వాగులను తలపిస్తున్నాయి. అధికారుల స్పందించి రహదారులపై నీరు నిలువ ఉండకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# డ్రైనేజీ సమస్య పరిష్కరించండీ సారూ

**మైలవరం** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బి కాలనీ వద్ద విటిపిఎస్ కాలనీ కి సంబంధించిన డ్రైనేజీ కాలువను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఈ డ్రైనేజీ కాలువ దుర్గంధం వెదజల్లుతూ చుట్టు ప్రక్కల నివసించే వారికి నిత్యం నరకం కనబడుతుంది. ఇదే విషయమై జెన్కో అధికారుల దృష్టికి ఇప్పటికే పలుమార్లు తీసుకెళ్లిన దానిని పట్టించుకోవడం లేదు. ఎవరు ఏమై పోతే మాకు ఏంటి మా వరకు మేము సంతోషంగా ఉన్నాం అనే విధంగా జెన్కో అధికారులు సమాధానం వ్యవహరించే వ్యవహార శైలి ఉంది. అదే విధంగా సచివాలయం ఎదురుగా ఉన్న పైప్ లైన్ గత కొన్ని నెలలుగా లీకేజ్ నీరు రోడ్డుపైకి వస్తున్నా కూడా చేనుకు అధికారులు చూసి చూడనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూన్నారు.

కొండపల్లి మున్సిపల్ సిబ్బంది కూడా నిత్యం వందల సార్లు అటువైపు కాని వెళ్తున్న అక్కడ చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ స్థానికులు రోగాల బారిన పడుతున్న కూడా మనకెందుకులే అని వారు కూడా అటువైపు కన్నీటి చూడడం లేదు. కొండపల్లి మున్సిపల్ కమిషనర్ కు స్థానికులు ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా కూడా దానికి సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం కొండపల్లి మున్సిపల్ కమిషనర్ యొక్క నిర్లక్ష్యం వ్యవహార శైలికి నిదర్శనం. అసలే వర్షాకాలం అంటువ్యాధులు ప్రబలే సమయం కావడంతో స్థానికులు మరీ భయభ్రాంతులకు గురిచేస్తోంది. కొండపల్లి మున్సిపల్ కమిషనర్ ఇప్పటికైనా నిర్లక్ష్య వైఖరి వీడి తక్షణమే ఈ సమస్యపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# లక్ష కోట్ల పెట్టుబడులు తెస్తాను

## - కె.ఏ పాల్, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు

**విజయవాడ** గ్లోబల్ పీస్ ఎకానమిట్ సమ్మిట్ అమెరికాలో జరుగుతుంది. అక్టోబర్ 1, 2 3 తేదీలలో సమ్మిట్ జరుగుతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ని సమ్మిట్ కి పిలిచాను. ఖజానా ఖాళీ అయింది అని చంద్రబాబు అసెంబ్లీ లో బాధ పడ్డారు. రాజకీయా నాయకులు కేసుల్లో ఉండి.. అభివృద్ధి చేయడం లేదు. విదేశాల్లో తిరిగి రేవంత్ రెడ్డి ఖాళీ చేతులతో వొచ్చారు. చంద్రబాబు ని పొలిటికల్ గా కలవడం లేదు.. గ్లోబల్ సమ్మెట్ కి మాత్రం హాజరు కావాలని కోరుతున్నాను. హైకోర్టు లో ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా ఇస్తామని ఇవ్వలేదని పిల్ వేసాను. ప్రత్యేక హోదా వస్తే మనకు రాయతీలు వస్తాయి. ఇన్వెస్ట్మెంట్ కౌన్సిలర్స్ డిసైడ్ చేయరు.. ప్రసిడెంట్స్ అండ్ ప్రైమ్ మినిస్టర్స్ డిసైడ్ చేస్తారు. ఎన్డీయే కి మద్దతు ఇచ్చే ముందు డిమాండ్ చేయకుండా తరువాత ఏవి రావని అన్నారు. కేంద్రం ఆంధ్రప్రదేశ్ కి ఎమీ ఇవ్వలేదు..అమరావతి కి 15వేల కోట్లు అప్పు ఇస్తామని అంటుంది.అప్పు మనకెందుకు. రాష్టానికి ఇన్వెస్ట్మెంట్ రావాలి అంటే చంద్రబాబు అమెరికా రావాలి. లక్ష కోట్లు ఇన్విస్ట్మెంట్ తీసుకొని వస్తాను. ఇన్విస్ట్మెంట్ తీసుకుని రాకపోతే ఆంధ్రప్రదేశ్ లో అడుగుపెట్టను. మొన్న జరిగిన ఎలక్షన్స్ ఈవిఎమ్ ఎలక్షన్స్ అని అన్నారు.

# పెద్దమండెంలో పరువు హత్య

**అన్నమయ్య** అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె మండల, పెద్దమండెంలో యువతి పరువు హత్యకు గురికావడం తీవ్ర కలకలం రేపుతోంది. పోలీసులు తెలిపిన వివరాలు.. తంబళ్లపల్లె మండలం, కొటాల పంచాయతి, ఎగువ బోయపల్లెకి చెందిన హరినాథ్ కుమార్తె గుగ్గిళ్ళ శ్వేత అదే గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ ను ప్రేమించింది. ఇంట్లో తెలిసి మైనర్ కు పెళ్లి చేయకూడదని మేజర్ అయ్యాక చేస్తామని చెప్పడంతో శ్వేత మంగళవారం సాయంత్రం పెద్దమండెం మండలం, బండ్రేవు వద్ద తపసిమాను గుట్టలో పలవరేను చెట్టుకు చున్నీతో ఊరేసుకుని చనిపోవడం, తల్లి దండ్రులు మృతదేహాన్ని కొంత దూరం తీసుకెళ్లి గుట్టుగా కాల్చేయడంతో పలు అనుమానాలకు తవిస్తోంది. కొట్టి చంపేసారా.. లేక ఆత్మ హత్య చేసుకొందని పరువు కోసం గుట్టుగా కాల్చేశారా పోలీసుల విచారణలో తేలాల్చి ఉంది. ఏదేమైనా బుధవారం ఉదయం వెలుగు చూసిన సంఘటనను పరువు హత్యగా పోలీసులు భావిస్తున్నారు...



## జోగి రమేష్పై మాజీ ఎమ్మెల్సీ

# అంగర మండిపాటు

**పాలకొల్లు** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో మాజీ మంత్రి జోగి రమేష్ పై మాజీ ఎమ్మెల్సీ టిడిపి బీసీ నేత అంగర రామ్మోహన్ మండిపడ్డారు. జోగి రమేష్ కుటుంబ సభ్యుల అక్రమాలు పుట్టలో పాముల ఒక్కోటి బయటకి వస్తున్నాయని అన్నారు. , అగ్రిగోల్డ్ భూముల విషయంలో తండ్రి మాట ఒకటి కొడుకు మాట మరొకటిగా ఉంది. జోగి రమేష్ అటాచ్మెంట్ లో ఉన్న భూములను ఎలా కొంటామంటుంటే కొడుకు రాజు అందరూ ఏ విధంగా కొన్నారో అదేవిధంగా కొన్నామన్నాడని అన్నారు. అక్కడే తండ్రి కొడుకులు మాటల మధ్య విభేదాలు ఉన్నాయని, అగ్రిగోల్డ్ భూముల విషయంలో అక్రమాలకు పాల్పడిన విషయం రుజువు కావడంతో జోగి రమేష్ కొడుకును అరెస్ట్ చేశారన్నారు. జోగి రమేష్ కు అధికారంలో ఉన్నప్పుడు గుర్తురాని బిసి గౌడ కులం కార్డు ఇప్పుడు గుర్తొచ్చిందా అంటూ ప్రశ్నించారు. నువ్వు బీసీ అయితే అవినీతి అక్రమాలు చేస్తే నీపై చర్యలు తీసుకోకూడదంటూ ప్రశ్నించారు. బీసీ లో పుట్టి అవినీతి చిల్లర కొట్టు రాజకీయాలు చేశావని బీసీలు అందరూ బాధపడ్డారని నువ్వు మంత్రిగా ఉన్నప్పుడు ఉన్న నియోజకవర్గం పెడనలో రొయ్యల చెరువులకు కమిషనర్లు వసూలు చేశావని ఆరోపించారు. జోగి రమేష్ చేసిన అవినీతి అక్రమాలకు భారతరత్న ఇవ్వాలంటూ ఎద్దేవా చేశారు...

# అన్న క్యాంటీన్కు శంకుస్థాపన

**సాలూరు** పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు తాసిల్దార్ కార్యాలయం లో మంత్రి సంధ్యారాణి అన్నా క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ ఈరోజు అన్న క్యాంటీన్ శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పేదవాడి ఆకలి తీర్చే మహత్తర కార్యక్రమం అని, గత ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ లను ధ్వంసం చేశారన్నారు ధ్వంసం చేశారన్నారు.

కొన్ని నియోజకవర్గాల్లో అన్నా క్యాంటీన్ లు స్వాతంత్ర దినోత్సవ రోజునే పేదవాడికి ఆకలి తీరుస్తాయి, కొన్ని కారణాల వలన స్థల సేకరణ అలస్యమైంది లేదంటే సాలూరులో కూడా రేపే అన్న క్యాంటీన్ ప్రారంభమయ్యేదని అన్నారు. అన్న క్యాంటీన్ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసి ఐదు రూపాయలకే పేదవాడి ఆకలి తీరుస్తామని అన్నారు.

# హజ్ యాత్ర -2025కు దరఖాస్తు చేసుకోండి

## - దరఖాస్తులన్నీ ఆన్లైన్‌లోనే స్వీకరణ - సెప్టెంబర్ 9వ తేదీ వరకు గడువు
## - ఏపీ మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్

**అమరావతి** హజ్ యాత్ర కోసం హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2025 కు ఆన్‌లైన్ దరఖాస్తు నమోదును ఈనెల 13వ తేదీ నుండి ప్రారంభించిందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ,న్యాయశాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు.హజ్ దరఖాస్తుల ఫారమ్‌లను పూరించడానికి చివరి తేదీ సెప్టెంబర్ 9వ తేదీ వరకు కేంద్ర హజ్ కమిటీ నిర్ణయించిందని తెలిపారు.హజ్ యాత్ర కోసం దరఖాస్తులు అన్నీ ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరించబడతాయని వెల్లడించారు.రాష్ట్రానికి చెందిన హజ్ యాత్రికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,నిర్ణీత గడువు ప్రకారం సమయానికి హజ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి యాత్రికుడు తన మెషిన్ రీడబుల్ ఇండియన్ ఇంటర్నేషనల్ పాస్‌పోర్ట్ వ్యాలిడిటీ హజ్ దరఖాస్తు ముగింపు తేదీకి ముందే జారీ చేయబడి ఉండాలని, 15-01-2026 వరకు చెల్లుబాటు అయ్యేలా ఉండాలని తెలిపారు. వయస్సు వయో పరిమితి లేదని,అయితే శిశువుల ప్రయాణం ఉచితం కాదని,పూర్తి విమాన ఛార్జీలో 10% వసూలు చేయబడుతుందని పేర్కొన్నారు.2 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న దరఖాస్తుదారుకు వయోజన యాత్రికుడుగా ఛార్జీ విధించబడుతుందన్నారు.హజ్ కమిటీ ఆఫ్ ఇండియాద్వారా హజ్‌కు అర్హత జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఉంటుందని తెలిపారు.మెహ్రమ్ లేకుండా కేటగిరీలో, 45 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గల స్త్రీలు 4 లేదా అంతకంటే ఎక్కువ మంది మహిళల సమూహాలలో ప్రయాణించడానికి నిబంధనల ప్రకారం అనుమతించబడతారని తెలిపారు.హజ్ 2025 కవర్ సైజులో కనీసం ఒకరు, గరిష్టంగా ఐదుగురు పెద్దలు+ఇద్దరు శిశువులు ఉండవచ్చునని తెలిపారు హజ్-2025కుఎంపికైన హజ్ యాత్రికులు మెడికల్ స్క్రీనింగ్ మరియు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ సమర్పించాల్సి ఉంటుందన్నారు అంతేకాకుండా, యాత్రికులు ఎంబార్కేషన్ పాయింట్‌కి ప్రాధాన్యతా క్రమంలో రెండు ప్రాధాన్యతలను ఇవ్వాలని మరియు యాత్రికుల బస వ్యవధి 40-45 రోజుల వరకు ఉండవచ్చునని తెలిపారు.హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2024 నుండి ప్రత్యేక 'హజ్ సువిధ' యాప్‌ను ప్రారంభించిందని తెలిపారు.దరఖాస్తుల పరిశీలనను, యాత్రకు సంబంధించి ఇతర వివరాలను తెలియజేయడం,యాత్రకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పన విషయాలు తెలియపరిచేందుకు సులభతరం చేయడం కోసం భారతీయ హజ్ చేపట్టిన చర్యలతో యాత్రికులకు ఎక్కువ సౌలభ్యం,సౌకర్యాన్ని అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.సమాచార సాంకేతికతను ఉపయోగించాలనే లక్ష్యంతో ఆన్లైన్ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు

దరఖాస్తుదారులు హజ్ కమిటీ సైట్ ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించడానికి మరియు వా/నీ ం.ఖ. రాష్ట్ర హజ్ కమిటీ ద్వారా సహాయాన్ని, వ్యక్తిగతంగా లేదా టోల్ ఫ్రీ నెం.1800-4257873, 0866- 2471786 లేదా మెయిల్ ద్వారా: పొందవచ్చునని తెలిపారు.ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లాలనుకునే యాత్రికులు అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్ ఎమ్ డి ఫరూక్ కోరారు.

# వేల కోట్ల రికార్డు

- **అమెరికాలో రూ.31502 కోట్లు**
- **దక్షిణ కొరియాలో రూ.4500 కోట్లు**
- **తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ**
- **25 కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు**
- **విజయవంతమైన సీఎం విదేశీ పర్యటన**
- **ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా ప్రణాళికలు**

ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బృందం విదేశీ పర్యటన విజయవంతమైంది. పెట్టుబడుల లక్ష్య సాధనలో సరికొత్త రికార్డు నమోదైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణకు భారీగా పెట్టుబడులు వెల్లువెత్తాయి. అమెరికా పర్యటనలో రూ.31502 కోట్ల పెట్టుబడులు రాగా.. చివరి రెండు రోజుల దక్షిణ కొరియా పర్యటనలోనూ అదే స్పందన వెల్లువెత్తింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దక్షిణ కొరియాకు చెందిన ప్రపంచస్థాయి కంపెనీలు ముందుకు వచ్చాయి. రూ.4500 కోట్ల పెట్టుబడులకు అక్కడి కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. దీంతో అమెరికా, దక్షిణ కొరియా పర్యటనతో మొత్తం రూ.36 వేల కోట్ల పెట్టుబడులను తెలంగాణ సాధించింది. మొత్తం 25 కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఆయా రంగాల్లో కొత్త సంస్థలు, కొత్త పరిశ్రమలతో వేలాది కొత్త ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి జనవరిలో దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొన్నారు. ఆ సందర్భంగా చేసుకున్న ఒప్పందాలతో రాష్ట్రానికి రూ.40232 కోట్ల పెట్టుబడులకు లైన్ కంపెనీలు సంసిద్ధత వ్యక్తం చేశాయి. తాజాగా అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో మరో రూ.36 వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. దీంతో ఎనిమిది నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం రూ.76,232 కోట్ల మేర పెట్టుబడుల లక్ష్యాన్ని చేరుకోవటం సరికొత్త రికార్డు నమోదు చేసింది. దేశంలోనే పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. దక్షిణ కొరియాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి బృందం ప్రధానంగా ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, ఇంధన స్టోరేజీ, టెక్స్ టైల్ రంగాలపై దృష్టి సారించింది. వీటిలో ప్రపంచంలో దక్షిణ కొరియాకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ సందర్భంగా పలు కంపెనీలతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు చర్చలు, సంప్రదింపులు జరిపారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించి, రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలని ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకొచ్చే కంపెనీలకు ప్రభుత్వం తగినంత సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. దీంతో అమెరికన్ కంపెనీల తరహాలోనే కొరియన్ కంపెనీల నుంచి భారీ స్పందన లభించింది. హ్యుందాయ్ మోటార్స్ తెలంగాణలో మెగా ఆటోమోటివ్ పరీక్షా కేంద్రం ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. తమ కంపెనీ రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ను హైదరాబాద్లో ఏర్పాటు చేసి గ్లోబల్ హబ్‌గా ఎంచుకుంటామని ప్రకటించింది. కంపెనీ కొత్త టెస్టింగ్ వాహనాలను తయారు చేసే సదుపాయం తెలంగాణలో అందుబాటులో ఉంటుందని అన్నారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో వస్త్ర తయారీ పరిశ్రమలు నెలకొల్పుతున్న యంగ్‌వన్ కంపెనీ హైదరాబాద్‌లో ఫ్యాషన్ సిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. అందుకు అవసరమయ్యే 10 ఎకరాల స్థలాన్ని ఎయిర్పోర్ట్ కు సమీపంలో కేటాయిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున సమ్మతించే లేఖను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి యంగ్‌వన్ ఛైర్మన్‌కు అందించారు. కాస్మెటిక్ ఇండస్ట్రీలో దక్షిణ కొరియా ప్రత్యేక స్థానముంది. ఆ రంగంలో పేరొందిన కంపెనీల పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాస్మెటిక్స్ తయారీ పరిశ్రమలు నెలకొల్పేందుకు పరస్పర సహకారం కోరారు. తెలంగాణలో వీటి తయారీకి ఉన్న అవకాశాలు, సాధ్యాసాధ్యాలు అన్వేషించాలని కొరియన్ బ్యూటీ ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్ (ఖూఃమిం)తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది. ఇదే సందర్భంగా మరో మూడు కొరియన్ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ప్రణాళికలను ప్రకటించాయి. డాంగ్‌బాంగ్ (ఆనీనిణఎజీనిణ) ఫార్మా కంపెనీ రూ. 200 కోట్ల పెట్టుబడితో ఏపీఐ తయారీ కేంద్రాన్ని నెలకొల్పనుంది. జేఐ టెక్ (ఏఎ ంవఇష్ట) కంపెనీ ఎల్‌ఈడీ మెటీరియల్ తయారీ ప్లాంట్ తో పాటు రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ కేంద్రం ఏర్పాటుకు ముందుకొచ్చింది. రూ. 100 కోట్ల పెట్టుబడులకు సిద్ధపడింది. చావి(అష్టజీవలతి) కంపెనీ హైదరాబాద్‌లో ఈవీ ఛార్జింగ్ ఇన్‌ఫ్రా ని తయారు చేయనున్నట్లు ప్రకటించింది. ఎల్ ఎస్ గ్రూప్, పోస్కో, ఎల్జీ, శామ్సంగ్ సీ అండ్ టీ, శామ్సంగ్ హెల్త్ కేర్, క్రాఫ్టన్, యూయూ ఫార్మా, జీఎస్ కాల్టెక్స్ కంపెనీల ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణలో తమ పెట్టుబడులకు అనువైన గమ్య స్థానంగా ఎంచుకోవాలని ఆహ్వానించారు. పర్యటనలో భాగంగా కొరియాలోని చెంగియాచియోన్ స్ట్రీమ్ రీడెవలప్‌మెంట్, హాన్ రివర్‌ఫ్రంట్ బ్యూటిఫికేషన్ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి బృందం సందర్శించింది. అక్కడ అనుసరించిన కొన్ని అద్భుతమైన నమూనాలను ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్మెంట్ ప్రాజెక్టుకు వాటిని పరిగణనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

ఆ ప్రాజెక్టుల అభివృద్ధికి అనుసరించిన విధానాలు, వాటిని నిర్వహిస్తున్న తీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ముఖ్యమంత్రి సందర్శించారు. ఇటీవలి ఒలింపిక్స్ విజేతలెందరినో ఈ యూనివర్సిటీ తీర్చిదిద్దింది. మన రాష్ట్రంలోనూ అదే తరహాలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నారు.

# సేవే ధ్యేయంగా అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తా

## - ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల :** జగిత్యాల నియోజకవర్గంలో సేవే ధ్యేయంగా అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్ అన్నారు..బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల పట్టణ, అర్బన్ మండలానికి చెందిన 243 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 80 లక్షల 52 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పంపిణీ చేశారు..ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం సహాయ నిధి చెక్కులు పేదల పాలిట వరం మారిందన్నారు.. రాష్ట్రం లో ఎక్కడా లేని విధంగా 4,520 డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జరిగిందన్నారు.తాగు నీటి కోసం 14 కోట్ల తో 14 లక్షల లీటర్ల ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరిగింది.. నియోజకవర్గంలో సేవే ధ్యేయంగా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని సేవా చేసే ఉద్దేశం తోనే రాజకీయాలకి వచ్చానని తెలిపారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ ఏఎంసీ ఛైర్మెన్ దామోదర్ రావు,మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిదులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇరవై అయిదు వేల చ.అడుగుల భారీ జాతీయ జెండా

**విశాఖపట్నం** విశాఖలో స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ ఆధ్వర్యంలో జెండా ఊం చా రహే హమారా పేరిట 25,000 చదరపు అడుగుల త్రివర్ణ పతాక ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వ మహిళా కళాశాల ఎదురుగా జరి గిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు హాజరయ్యారు. భారతదేశం యొక్క స్వాతంత్ర్య స్ఫూర్తిని పెం పొందించే ఈ దేశభక్తి కార్యక్రమానికి హాజరవడం చాలా సంతోషంగా ఉందని గంటా అన్నారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న నిర్వాహ కులను ఆయన అభినందించారు. భారదేశం మొత్తం పండుగ వాతావ రణంలో ఆగష్టు 15 సెలబ్రేట్ చేసుకుంటున్నామన్నారు. జాతీయ జెండాను ప్రతీ చిన్న కార్యాలయంపై ఎగురవేసి దేశం పట్ల, స్వతంత్ర్య తెచ్చిన మహనీయుల పట్ల, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య పట్ల నిబద్ధత చాటుకో వడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజయ్యారు.

# పిఠాపురంలో బీజేపీ ర్యాలీ

**పిఠాపురం** ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపునిచ్చిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా కాకినాడజిల్లా పిఠాపురంలో బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో భారతీయ జనతాపార్టీ కాకినాడజిల్లా ఇన్చార్జ్ రంబాల వెంకటేశ్వరరావు,భారతీయ జనతాపార్టీ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి గండి కొండలరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

వాయిస్ ఓవర్:- పిఠాపురం పట్టణం కుక్కుటేశ్వరస్వామి దేవస్థానం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో బీజేపీ,టీడీపీ,విశ్వ హిందూపరిషత్,జనసేనపార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు జాతీయజెండాలు పట్టుకుని పిఠాపురం పట్టణం మీదుగా గొల్లప్రోలు పట్టణం వరకు ర్యాలీగా వెళ్ళారు.దారి పొడవునా జై భారత్,భారత్ మాతా కీ జై అనే నినాదాలతో మార్మోగింది.ఈ సందర్భంగా రంబాల వెంకటేశ్వరరావు,గండి కొండలరావు, బుర్రా కృష్ణంరాజు,సఖుమళ్ళ గంగాధర్.గుండ్ర అరుణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో దాట్ల సూర్యనారాయణరాజు,పెండెం బాబ్జీ,పసుపులేటి సత్తిబాబు,బుర్రి మురళీధర్రావు,దంగేటి దొరయ్య,దువ్వా వెంకటేశ్వరరావు,పిల్లా ముత్యాలరావు,దోనె అచ్యుతరామయ్య,అల్లుబోయిన సూరిబాబు,వాసంశెట్టి శ్రీనివాస్,తోట ఏడుకొండలు,ఓలేటి వెంకటేశ్వరరావు,అడబాల శ్రీనివాస్,కర్నీడి తాతయ్యలు,ఖండవల్లి మారేశ్,అద్దంకి పార్థసారథి,ఆడబాల వీరమోహన్రావు,వానపల్లి రమణ,నెక్కల సత్యనారాయణ,సురేంద్రదత్తు తదితరులు పాల్గొన్నారు.

# భర్త ఇంటిముందు భార్య బైఠాయింపు

**కరీంనగర్** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో కేంద్రంలో భర్త ఇంటి ముందు ఓ భార్య బైఠాయించి న్యాయం చేయాలని నిరసనకు దిగింది.

వివరాల్లోకి వెళితే తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామానికి చెందిన శిరీష కు,శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన బొంగొని ప్రవీణ్ కుమార్ తో 2017 మే 19న వివాహం జరిగిందని తెలిపారు. మా దంపతులకు ఆగస్టు 17 2018 న తనుశ్రీ అనే పాప జన్మించిందని పాప జన్మించినప్పటి నుండి తనను పట్టించుకోవడంలేదని అదనపు కట్నం తేవాలని ఇబ్బందులకు గురి చేస్తూ వేరే మహిళతో సహజీవనం చేస్తూ తనను నిర్లక్ష్యం చేస్తూ కాపురానికి తీసుకుపోవడం లేదని ఆవేదన వెలుబుచ్చింది.

సంఘటన స్థలానికి చేరుకున్న కేశవపట్నం పోలీసులు శిరీషను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాల్సిందిగా పేర్కొని తీసుకువెళ్లారు.

# దువ్వాడ ఎపిసోడ్‌లో రాజకీయ వ్యూహం

**శ్రీకాకుళం :** శ్రీకాకుళం జిల్లాలో ప్రముఖ రాజకీయ కుటుంబాల్లో దువ్వాడ కుటుంబం ఒకటి. వాస్తవానికి దువ్వాడ శ్రీనివాస్ తండ్రివైపు నుంచి ఎవరికీ రాజకీయ నేపథ్యం లేదంటున్నారు. ఆయన తండ్రి సాధారణ రైల్వే ఉద్యోగి. ఇదే సమయంలో ఆయన అత్తింటి వారు తొలి నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ఇక వాణిని వివాహం చేసుకున్నాకే దువ్వాడ రాజకీయాల్లోకి వచ్చారు. జిల్లాలో కీలక నేత అయిన దివంగత కింజరాపు ఎర్రన్నాయుడి కుటుంబానికి తొలి నుంచి ప్రత్యర్థిగా దువ్వాడ మామ సంపతిరావు రాఘవరావు రాజకీయాలు చేస్తూ వచ్చారు.ఎర్రన్నాయుడు ఎమ్మెల్యేగా పోటీ చేసిన తొలి ఎన్నిక తప్పితే ఆ తర్వాత జరిగిన మూడు ఎన్నికల్లోనూ దువ్వాడ మామ సంపతిరావు రాఘవరావే ఆయనకు ప్రత్యర్థి. ఇక దువ్వాడ వాణి సైతం 2004లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఇలా దువ్వాడ కుటుంబం నుంచి ఆయన మామ, భార్య, తప్పితే దువ్వాడ శ్రీనివాసే కింజరాపు కుటుంబానికి రాజకీయ ప్రత్యర్థులుగా పోరాడారు. ఐతే గత ఎన్నికల ముందు టెక్కలి రేసులో దువ్వాడ కుటుంబం నుంచి కాకుండా మరొకరిని పోటీకి దింపాలని వైసీపీ అధిష్టానం భావించిందట? ఇక్కడే అసలు రాజకీయం మొదలై? కుటుంబంలో చిచ్చుకు కారణమైందని చెబుతున్నారు.2019లో శ్రీకాకుళం ఎంపీగా పోటీ చేసి ఓడిన దువ్వాడ శ్రీనివాస్‌కు ఎమ్మెల్సీగా అవకాశమిచ్చారు ఆ పార్టీ అధినేత జగన్. ఇక 2019లో టెక్కలి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన పేరాడ తిలక్‌ను గత ఎన్నికలకు ఎంపీగా పోటీకి నిలిపారు. దీంతో టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరిని నిలపాలని వైసీపీలో చర్చ జరిగిందని చెబుతున్నారు. ఆ సమయంలో దువ్వాడ ఇన్‌చార్జిగా ఉండటం వల్ల? ఆయన భార్య వాణి పోటీ చేయాలని భావించారట. ఐతే దువ్వాడ మాత్రం అప్పటికే తనకు సన్నిహితంగా ఉంటున్న మాధురిని తెరపైకి తేవాలని ప్రతిపాదించారని అంటున్నారు. దీంతో అప్పటివరకు మాధురి పట్ల కాస్త మెతక వైఖరితో వ్యవహరించిన దువ్వాడ వాణికి అనుమానం మొదలైనట్లు చెబుతున్నారు. తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్న వాణి? భర్త సహకారంతో తన పిల్లలకు ఆ వారసత్వాన్ని అప్పగించాలని భావిస్తే? హఠాత్తుగా వేరే మహిళ తమ కుటుంబంలో చొరబడి ఏకంగా రాజకీయంగా కీలకమవ్వడాన్ని వాణి తట్టుకోలేకపోయారంటున్నారు.దీంతో పార్టీ ప్రతిపాదనకు తన భర్త ఆలోచన తోడైతే? తమ కుటుంబ రాజకీయమే ప్రమాదంలో పడుతుందనే ఆందోళనతో వాణి అప్పటి సీఎం జగన్‌ను కలిసి తానే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని, అవకాశం ఇవ్వాలని ప్రతిపాదించినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో దువ్వాడ బదులుగా వేరొకరికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ఆలోచనలో ఉన్న జగన్? అప్పటికప్పుడు వాణిని ఇన్‌చార్జిగా నియమిస్తున్నట్లు ప్రకటించారంటున్నారు.అధినేత ఆశీస్సులతో ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరించిన వాణి? ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధమవగా, ఎన్నికల సమయంలో దువ్వాడ వ్యూహాత్మకంగా పావులు కదిపి టికెట్ సాధించుకున్నారంటున్నారు. దీంతో ఇండిపెండెంట్‌గా పోటీకి దిగాలని వాణి సిద్ధపడగా, కుటుంబ కలహాలు బయటపడితే? ఎన్నికల్లో ప్రభావం చూపుతుందనే ఆలోచన చేసిన ఎమ్మెల్సీ దువ్వాడ తన భార్యకు ఆస్తులను రాసిచ్చి బుజ్జగించినట్లు చెబుతున్నారు. భర్త పేరిట ఉన్న ఆస్తులు, కంపెనీలు తన చేతికి రావడంతో ఎన్నికల సమయంలో శాంతించిన వాణి?. ఎన్నికల ప్రచారంలో మాధురి యాక్టివ్ అవ్వడమే కాకుండా? తానే సర్వం అన్నట్లు ఎలక్షనీరింగ్ చేయడంతో వాణి రగిలిపోయినట్లు చెబుతున్నారు. ఇక ఎన్నికల తర్వాత కూడా టెక్కలి కేంద్రంగా దువ్వాడ, ఆయన స్నేహితురాలు రాజకీయాలు చేయాలని భావించడాన్ని భరించలేకపోయిన వాణి? కుమార్తెలతో కలిసి వివాదానికి దిగినట్లు చెబుతున్నారు.ఎన్నికల ముందు ఆస్తులు రాసిచ్చినా?. రాజకీయంగా పిల్లలకు నష్టం జరగకూడదనే ఉద్దేశంతోనే దువ్వాడ ప్రస్తుతం నివాసం ఉన్న ఇంట్లోకి వెళ్లాలని వాణితోపాటు కుమార్తెలు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తాము ఆ ఇంట్లో ఉంటే మాధురి అక్కడికి రాదని? ఆ విధంగా తమ కుటుంబ రాజకీయ మనుగడకు ముప్పు లేకుండా కాపాడుకోవాలని వాణి నిర్ణయించినట్లు సమాచారం. ఇదే సమయంలో తాను భర్తను నేరుగా ఢీకొట్టి? ఇన్నాళ్లు తెరచాటుగా కొనసాగిన వ్యవహారాన్ని బయటకు లాగడం ద్వారా దువ్వాడ, ఆయన స్నేహితురాలిని రాజకీయంగా తొక్కేయడమూ వాణి ఆలోచనేనంటున్నారు.

అంతిమంగా దువ్వాడ తమ దారికి వస్తే సరేసరి లేదంటే ఆయనను దోషిగా నిలిపి?. రాజకీయంగా దెబ్బతీయడమే వాణి వ్యూహమంటున్నారు. ఇందుకోసం కుటుంబంలో అందరి సహకారం తీసుకున్నట్లు చెబుతున్నారు. మొత్తానికి జడ్పీటీసీ వాణి రాజకీయ వ్యూహంతోనే మొత్తం ఎపిసోడ్‌ను నడిపిందని అంటున్నారు

# వచ్చేస్తున్నాయ్... కుంకీ ఏనుగులు

**తిరుపతి :** చిత్తూరు జిల్లా శివారులో ఆహారం కోసం వచ్చి ఏనుగులు బలి అవుతున్నాయి. అలాగే కష్టపడి పండించిన పంటలను ఏనుగుల నుంచి రక్షించేందుకు రైతులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఇది ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎప్పుడు వినిపిస్తున్న మాట. ఈ సమస్యలకు పరిష్కారం చూపేందుకు పవన్ కళ్యాణ్ ముందడుగు వేశారు. కుంకీ ఏనుగులను కర్ణాటక నుంచి తెప్పించారు. కుంకీ ఏనుగులు అనేది శిక్షణ పొందిన ఏనుగులను పిలుస్తారు. మనకు కర్నాటక రాష్ట్రం లో ఎక్కువ కుంకీ ఏనుగులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ప్రస్తుతం రెండు కుంకీ ఏనుగులు ఉన్నాయి. కుప్పం నియోజకవర్గం రామకుప్పం పరిధిలోని నెనియాల అడవిలో వీటిని సంరక్షణ జరుగుతుంది. ఈ కుంకీ ఏనుగుల్లో వినాయక అనేది చిత్తూరు జిల్లాలో అడవిలో బంధించి ఏడాది పాటు శిక్షణ పొందిన ఏనుగు... మరొక్కటి జయంత్ తిరమల నుంచి తెచ్చిన ఏనుగు. 2016 నుంచి ఇవి మన రాష్ట్రంలో ఏ ప్రమాదం జరిగిన.. ఎక్కడైన ఏనుగుల దాడులు జరిగినా... ఏనుగులను ప్రమాదం నుండి కాపాడేందుకు.. జనసంచారం లో నుండి అడవిలోకి మళ్లించడానికి లేదా పెట్టుకునేందుకు ఈ కుంకీలు చేస్తున్నాయి.ఉమ్మడి చిత్తూరు జిల్లా అనగానే వన్యప్రాణుల నెలవు. అభయారణ్యాలు ఎక్కువ ఉన్న ఈ జిల్లాలో ఏనుగులు కూడా ఎక్కువే. చిత్తూరు జిల్లాకు తమిళనాడు, కర్నాటక అడవులు ఉండడంతో అన్ని ప్రాంతాల్లో ఏనుగుల కదలికలు ఉంటాయి. కౌండిన్య అభయారణ్యం సుమారు 357 చదరపు కిలోమీటర్ల పరిధిలో 88,550 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. ఇది గజరాజుల ఆవాసం గా చెప్పొచ్చు. మూడు రాష్ట్రలు కలిగిన కౌండిన్య అభయారణ్యం లో ఏనుగుల సంచారం ఎక్కువగా ఉంది. మూడు రాష్ట్రాల అటవీ శాఖ అధికారులు ఇతర రాష్ట్రాల వైపు ఏనుగులను తరిమేస్తున్నారు. దీని ద్వారా అవి ఎటు వెళ్లాలో తెలియకపోవడంతో ఆహారం కనిపించే పంటల వైపు వస్తున్నాయి. అధికారుల ఏనుగుల గణన ప్రకారం చిత్తూరు జిల్లాలో 110 ఏనుగులు, తమిళనాడు 300 ఏనుగులు, కర్నాటక 400 ఏనుగులు ఉన్నాయని అంచనా కు వచ్చారు. ఇవన్ని తమ రాష్ట్రానికి సంబంధించినవి కావు అనేలా మూడు రాష్ట్రాల అటవీ శాఖ అధికారులు వ్యవహరించే తీరు ఏనుగుల దాడులు... రైతులు ప్రాణాలు... పంటలు నష్టపోయేందుకు ప్రధాన కారణం. వీటి కారణంగా పలు సందర్భాల్లో గొడవలు కూడా జరిగాయి. కర్నాటక రాష్ట్ర అటవీ శాఖ అధికారుల వద్ద ఎయిర్ గన్స్ ఉండడం తో వాటిని వల్ల ఏనుగులు బయపడి మన ఏపీలోని చిత్తూరు జిల్లా వైపు ఎక్కువగా సంచరిస్తుంటాయి.అడవిలో ఉండాల్సిన ఏనుగులు జీన సంచారం ఉన్న ప్రాంతానికి ఎందుకు వేస్తున్నాయి అనేది అసలు సమస్య. చిత్తూరు జిల్లా సరిహద్దు అయిన పలమనేరు, కుప్పం నియోజకవర్గాల పరిధిలోని రామకుప్పం, శాంతిపురం మండలాల్లో ఏనుగుల కదలికలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పంటలు వేసి అవి చేతికి అందే సమయానికి ఏనుగులు వచ్చి నాశనం చేస్తున్నాయి. కొందరు రైతులు ఏనుగుల భారీ నుంచి తమ పంటలను కాపాడుకునేందుకు విద్యుత్ షాక్ పెట్టి వాటి మరణాలకు కారణమవుతున్నారు. అసలు ఏనుగులు ఎప్పుడు గుంపుగా ఉండేందుకు ఇష్టపడుతాయి. ఎక్కడ తిరిగినా అవి కలిసి తిరుగుతాయి. ఇందులోని ఓ మగ ఏనుగు ముందుండి మందను నడిపిస్తుంది. అడవిలో నీటి సమస్య, అవి తినే ఆహారం లేకపోవడం, చెట్టు నరికేసి వాటి పరిసరాల్లో నిర్మాణాలు చేపట్టడం చేస్తుంటారు. వీటి కారణంగా అడవిలో ఉండాల్సిన ఏనుగులు పంటల పై పడుతున్నాయి. పంటలు పైకి వస్తే వాటిని మళ్లించేందుకు రైతులు, అటవీ శాఖ అధికారులు పలు ప్రయత్నాలు చేస్తుంటారు. ఇలాంటి గుంపు నుంచి విడిపోయిన ఒంటరి ఏనుగే ప్రమాదాలకు కారణం. అవి గుంపు నుంచి బయటకు వస్తే ఎలా వెళ్లాలి... ఎక్కడ వెళ్లాలో తెలియక.. రైతులు పెట్టే శబ్దాలకు అవి భయపడి ప్రజలు పైకి దాడులు చేస్తాయి. పలమనేరు ప్రాంతంలో 4610 హెక్టార్ల అడవి ఉండగా అందులో 3426 హెక్టార్ల మేర ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. సహజంగా అడవిలో లభించే ఆహారం కంటే బయట పంటైన చెరుకు, అరటి, వరి, మామిడి తదితర పంటలు పై ఆసక్తితో అటవి ప్రాంతం నుంచి బయటకు వస్తున్నట్లు అధికారులు అంచనా వేశారు. దీని ద్వారా వందల హెక్టార్ల పంట నష్టం... 22 మందికి పైగా రైతులు... 8 వరకు ఏనుగులు చనిపోయినట్లు తెలుస్తుంది.పలమనేరు ను ఇప్పటికే ఏనుగుల హబ్ గా 2016లో ప్రకటించింది. మాజీ మంత్రి, పలమనేరు ప్రస్తుత ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి గతంలో పలమనేరు నుంచి 10 కిలో మీటర్లు దూరం లో ఉన్న అటవీ శాఖ భూమిలో గజరామమం అని ఏర్పాటు చేసి అభివృద్ధి చేసారు. గత ఐదు సంవత్సరాలుగా ఆ ప్రాంతాన్ని ఎవరు పట్టించుకోలేదు.

ప్రస్తుతం అటవీశాఖ ఆ భూమి గురించి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ మరో ఐదు గజరాజులను పెట్టేందుకు పనులు ప్రారంభించారు. మిగిలిన వాటిని ఎక్కడ పెట్టాలనే దానిపై చర్చ నడుస్తోంది. గజరామమం ప్రాంతంలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు సంబంధించిన నిధులు విడుదల చేయనున్నారు. పవన్ కళ్యాణ్ నిర్ణయం పట్ల గజరాజుల దాడులను ఎదుర్కొంటున్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# స్నేహానికి ప్రాణమిచ్చే వ్యక్తి అల్లు అర్జున్

## - ఆయ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో బన్నీ వాసు భావోద్వేగం



స్నేహితుడికి అవసరం ఉందంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా అల్లు అర్జున్ అండగా ఉంటారని నిర్మాత బన్నీ వాసు అన్నారు. 'ఆయ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. అల్లు అర్జున్‌తో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. 'నాకు కష్టం వచ్చిందంటే ఇద్దరు వ్యక్తులు ఎప్పుడూ ముందుంటారు. వాళ్లలో ఒకరు మా అమ్మ అయితే.. రెండో వ్యక్తి నా స్నేహితుడు అల్లు అర్జున్. 'ఆయ్' సినిమా ప్రచారం సరిగ్గా జరగడంలేదని.. బన్నీని పోస్ట్ పెట్టమని అడగాలని మా టీమ్ వాళ్లు కోరారు. కానీ, నేను ఆయన్ను అడగలేదు. నేను సమాచారం ఇవ్వకుండానే ఆయనే తన ఎక్స్‌లో ఈ చిత్రం గురించి పోస్ట్ చేశారు. నాకు అవసరం ఉన్న ప్రతిసారి ఆయన ముందుండి నడిపిస్తారు. ఒక స్నేహితుడికి కష్టమొస్తే.. తనకు ఎలా సపోర్ట్ చేయాలని తెలిసిన ఏకైక వ్యక్తి నా దృష్టిలో అల్లు అర్జునే. 20 ఏళ్ల క్రితం నేను గీతా ఆర్ట్స్ నుంచి వెళ్లిపోవాల్సిన సంఘటన ఎదురైంది. ఆరోజు బన్నీ నాకు సపోర్ట్ చేయడం కోసం వాళ్ల నాన్నను కూడా ఎదిరించారు. అప్పుడు ఆయన సపోర్ట్ చేయకపోతే ఈరోజు నేను ఈ స్థానంలో ఉండేవాడిని కాదు. తన స్నేహితుల్లో ఎవరికి అవసరం వచ్చినా ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా బన్నీ సపోర్ట్ చేస్తాడు. మంచి వ్యక్తి' అంటూ తమ స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. 'సినిమాలకు సంబంధించిన విషయాలను సినిమా వరకు మాత్రమే ఆలోచించగల హీరో ఎన్టీఆర్. 'ఆయ్' ట్రైలర్‌ను పిఠాపురంలో చేయాలని నాకు అనిపించినప్పుడు ఎన్టీఆర్‌కు ఈ సమాచారాన్ని అందించాం. నిర్మాతకు ఉపయోగ పడుతుందంటే మిగతా విషయాలేవీ పట్టించుకోవద్దు అని చెప్పారు. ఈ విషయంలో ఆయనకు కృతజ్ఞతలు చెప్పాలి. నేను మొదటి నుంచి పవన్ కల్యాణ్ అభిమానిని. ఈరోజు ఆయనతో పాటు పొలిటికల్ జర్నీలో ఉంటున్నానంటే నా అదృష్టమని చెప్పాలి' అంటూ బన్నీ వాసు భావోద్వేగానికి గురయ్యారు. ఎన్టీఆర్ బావ మరిది నార్నే నితిన్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'ఆయ్' ... మేం ఫ్రెండ్సండి అనేది ఉపశీర్షిక. నయన్ సారిక హీరోయిన్. అంజి కె.మణిపుత్ర దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఎన్టీఆర్‌కు గాయాలంటూ ప్రచారం

## - క్షేమంగానే ఉన్నారంటూ స్పష్టీకరణ



ప్రముఖ హీరో ఎన్టీఆర్ కు తీవ్ర గాయాలయ్యాలంటూ బుధవారం ఉదయం వార్తలొచ్చాయి. దీనిపై నటుడి టీమ్ స్పందించి ఆ వార్తలను ఖండించింది. ఆయన సురక్షితంగా ఉన్నారని స్పష్టం చేసింది. 'జిమ్ చేస్తుండగా ఎన్టీఆర్ ఎడమ చేతికి రెండు రోజుల క్రితం స్వల్ప గాయమైంది. అయినప్పటికీ ఆయన 'దేవర' షూటింగ్‌లో మంగళవారం పాల్గొన్నారు. ప్రస్తుతం కోలుకుంటున్నారు. ఆయకు పెద్ద ప్రమాదం జరిగినట్టు వస్తున్న వార్తలు అవాస్తవం. దయచేసి ఆ ప్రచారాన్ని నమ్మకండి' అని విజ్ఞప్తి చేసింది. ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'దేవర'. ఈ సినిమా షూటింగ్‌లోనే ప్రమాదం చోటుచేసుకుందని, నటుడికి గాయాలయ్యాయని ప్రచారం జరుగుతోంది. మరోవైపు, ఆయన రోడ్డు ప్రమాదానికి గురయ్యారని, ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారంటూ ప్రచారం జరగ్గా టీమ్ రియాక్ట్ అయింది.


# డబుల్ ఇస్మార్ట్ కోసం రామ్ ఫీట్లు

థియేటర్లలో మాస్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేయాలంటే హీరో ఏదో ఒక రిస్కీ ఫీట్ చేయాల్సిందే. మూవీ లవర్స్ కోసం అలాంటి రిస్క్ చేసే యాక్టర్లలో ఒకడు రామ్ పోతినేని. పూరీజగన్నాథ్ దర్శకత్వంలో రామ్ నటించిన చిత్రం డబుల్ ఇస్మార్ట్ (ఆనీబీశ్గి÷ తాపజీసబి). బ్లాక్ బస్టర్ హిట్ ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రంలో కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా పూరీ టీం ఏదో ఒక అప్‌డేట్‌తో అభిమానులు, సినీ జనాల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. కాగా ఈ సినిమా కోసం బాలీ (ఇండోనేషియా)కి వెళ్లి తక్కువ టైంలో తప్పనిసరి పరిస్థితుల్లో 18 కిలోలు బరువు తగ్గానని చెప్పాడు రామ్. కాగా ఈ మూవీలో గన్స్, రౌడీలతో స్టైలిష్ యాక్షన్ పార్టు ఉండబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెప్పకనే చెబుతున్నాయి. దీని కోసం రామ్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. డబుల్ ఇస్మార్ట్ బీటీఎస్ స్టిల్స్ చూస్తే ఈ విషయం మీకే అర్థమవుతుంది. ఈ మూవీని నైజాంలో ప్రైమ్ షో ఫిలిమ్స్ విడుదల చేస్తుండగా.. తమిళనాడులో పాపులర్ ఫిలిం డిస్ట్రిబ్యూషన్ కంపెనీ శక్తి ఫిలిం ఫ్యాక్టరీ విడుదల చేస్తోంది. ఇప్పటికే ధిమాక్కిరికిరి డబుల్ ఇస్మార్ట్ టీజర్, ట్రైలర్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో హక్కులను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ సొంతం చేసుకుంది.



# ఆదిపురుష్ ఫెయిల్ కావడంతో ఏడ్చేశాను

## - నటి కృతి సనన్ తాజా వేదన



రెబల్ స్టార్ ప్రభాస్, బాలీవుడ్ నటి కృతి సనన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం ఆదిపురుష్ బాక్సాఫీస్ వద్ద అట్టర్‌ఫ్లాప్‌గా నిలిచింది. ఇక ప్రభాస్ రాధేశ్యామ్ తర్వాత మరో డిజాస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఈ సినిమా పరాజయంపై తాజాగా స్పందించింది నటి కృతి సనన్. ఆదిపురుష్ ఫ్లాప్ అయినప్పుడు నేను చాలా బాధపడ్డాను. మనం ప్రాణం పెట్టిన సినిమాలు పరాజయం అయితే తీవ్ర కుంగుబాటుకు లోనవుతాం. కొన్నిసార్లు ఏడ్చేస్తాం. అయితే ఈ తప్పు ఎక్కడ జరిగిందోనని ఆలోచిస్తాం. ఎదుటివారి విశ్వాసాలు, మనోభావాలను దెబ్బతీయడం అనేది మా లక్ష్యం కాదు. ప్రతి ప్రాజెక్ట్ వెనుక ఉద్దేశం పాజిటివ్‌గానే ఉంటుంది. అయితే అప్పుడప్పుడు అది కొందరికి నచ్చకపోవచ్చు. ఏది ఏమైనా ఈ అనుభవాల నుండి మనం చాలా నేర్చుకుంటాం. ఒక నటిగా నేను ఎప్పుడు పాజిటివ్‌గా ముందుకెళ్లాలి. తర్వాతి ప్రాజెక్ట్‌లపై దృష్టి పెట్టాలి. ఒక సినిమా హిట్ అవ్వడం అనేది చాలా అంశాల మీదా ఆధారపడి ఉంటుంది. అప్పటివరకు మన పనిని మనం 100 శాతం పూర్తి చేసుకుంటూ వెళ్లాలి అంటూ కృతి వెల్లడించింది.గతేడాది 'క్రూ', 'తేరీ బాతోన్ మే ఐసా ఉల్జా జియా' సినిమాలతో హిట్లు అందుకున్న ఈ భామ ప్రస్తుతం దోపట్టి అనే సినిమాలో నటిస్తుంది. బాలీవుడ్ నటి కాజోల్ దేవ్‌గణ్ నటిస్తున్న ఈ సినిమాకు శశాంక చతుర్వేది దర్శకత్వం వహిస్తున్నాడు.

# ప్రభాస్ సినిమాలో నేను లేను

# అభిమానులకు షాకిచ్చిన మృణాల్ ఠాకూర్

వరుస విజయాలతో జోష్ మీదున్నారు ప్రభాస్. ఆయన హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన 'సీతారామం' బ్యూటీ మృణాల్ నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా వీటిపై ఆమె స్పందించారు. ప్రభాస్‌తో మృణాల్ ఉన్న ఫొటోను ఇన్‌స్టాలో ఓ నెటిజన్ పోస్ట్ చేశారు. 'ఇది హను రాఘవపూడి చిత్రం ఫస్ట్‌లుక్' అని ఆ ఫొటోకు క్యాప్షన్ పెట్టారు. ఈ పోస్ట్‌పై మృణాల్ స్పందించారు. 'మీ ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెడుతున్నందుకు క్షమించండి. నేను ఈ ప్రాజెక్ట్‌లో లేను' అని కామెంట్ చేశారు. దీంతో రూమర్‌కు చెక్ పడింది. మరి ఇందులో ప్రభాస్ సరసన ఎవరు కనిపిస్తారో అనే చర్చ మరోసారి మొదలైంది. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా ఓ పీరియాడికల్ డ్రామాగా ఈ చిత్రం రానుంది. దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో ఇది తెరకెక్కనుంది. తాజాగా దీనికి సంబంధించిన టైటిల్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన ఆగస్టు 17న రానున్నట్లు తెలుస్తోంది.



# యశ్ టాక్సిస్ చిత్రంలో అక్షయ్ ఒబెరాయ్



యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' తెరకెక్కిస్తున్న సినిమా షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ భాగమయ్యారు. ఈ విషయాన్ని తెలుపుతూ అక్షయ్ పోస్ట్ పెట్టారు. ఆయన్ని టీమ్‌లోకి ఆహ్వానిస్తూ మూవీ యూనిట్ పంపిన లెటర్‌ను షేర్ చేశారు. 'మీలాంటి ప్రతిభావంతులైన నటులతో కలిసి పనిచేసేందుకు 'టాక్సిక్' టీమ్ ఆసక్తిగా ఉంది' అంటూ అక్షయ్‌ను ప్రాజెక్ట్‌లోకి ఆహ్వానించింది మూవీ యూనిట్. ఈ చిత్రం ప్రకటించిన తర్వాత ఇప్పటివరకు ఇందులోని నటీనటులు గురించి వెల్లడించలేదు. మొదటిసారి అక్షయ్ భాగమైనట్లు తెలుపుతూ పోస్ట్ చేయడంతో అభిమానులు సంబరపడుతున్నారు. ఈ ఏడాదిలో 'ఁ÷టైర్'తో పలకరించిన అక్షయ్.. 'టాక్సిక్'తో కన్నడ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వనున్నారు. యశ్ నటిస్తోన్న 19వ చిత్రమిది. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్.. అన్నది ఉపశీర్షిక. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీఎఫ్' సిరీస్ విజయాల తర్వాత యశ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



# గద్దల్లా పీక్కుతింటున్న నకిలీ రిపోర్టర్లు

## - 500 పెట్టు ఐడి కార్డు పట్టు



- పదవ తరగతి చదవని వాడు కూడా రిపోర్టరే అంట
- సమస్యలు రాయడం దేవుడెరుగు పులిస్టాప్‌లు కామాలు కూడా పెట్టడం రాదు
- ఒక్క పేపర్లో వస్తే దాన్ని పట్టుకొని వసూల్ దందా కు పాల్పడుతున్న వైనం
- బోరింగ్ ల దగ్గర కూడా వసూల్ చేసే నీచ స్థితి వెల్లడి

(ఆర్ కె -ప్రశ్న న్యూస్ బ్యూరో)

జర్నలిజం ఈ మాట వింటే అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరుగెడుతాయి. అది ఒకప్పటి మాట ప్రస్తుతం జర్నలిస్టులు అంటే చాలామందికి రిపోర్టర్లకు ఆ విలువ తెలియదు ఎందుకంటే వాళ్లు జర్నలిజం చేయలేదు, కనీసం సమాజం పట్ల అవగాహన లేదు, పదవ తరగతి కూడా చదవని వాళ్ళు ఇప్పుడు రిపోర్టర్లుగా చలామణి అవుతూ ఒక భయానకాన్ని సృష్టిస్తున్నారు. రాజకీయంలో ఎలా చదువు సంధ్య లేని ఎంతోమంది తెల్లచొకాలు వేసుకొని నాయకులమంటూ వసూల్ దందా చేస్తున్నారో అలాగే ఇప్పుడు జర్నలిజం పేరుతో రిపోర్టర్లు అంటూ 500 పెట్టి ఒక సంస్థ ఐడి కార్డు తీసుకుని వసూల్ దందా గట్టిగా చేస్తుర్రు చెప్పాలంటే 80% మంది విద్యార్హతలు లేని రిపోర్టర్ల ఇలా సంపాదనకు ఎగబడ్డారు. ఇటీవల రిపోర్టర్లు అని చెప్పుకునే చాలామందికి వార్తలు రాయడానికి రాదు అదంత ఎందుకు వాట్సాప్ వార్తలు కూడా ఎడిట్ చేయలేరు. పులిస్టాపులు కామాలు ఎక్కడ పెట్టాలో తెలియదు

అసలు చాలామందికి పులిస్టాపులు కామాలు అంటే కూడా తెలియని వాళ్ళు ఉన్నారు. ఎందుకంటే జర్నలిజానికి సంబంధించిన కనీస విలువలు పరిజ్ఞానం వాళ్లకు ఉండదు దానితో ప్రస్తుతం సమాజంలో జర్నలిజం అనే పదానికి విలువ లేకుండా చేశారు కొంతమంది నకిలీ రిపోర్టర్లు.

### 500 కే ఐడి కార్డ్, ఎన్ని కావాలి

ఇప్పుడు మార్కెట్లో పుట్టగొడుగుల అనేక పేపర్లు పుట్టుకొచ్చాయి దానికి తోడు ఆన్లైన్ పేపర్లు అంటూ వేయి లలో ఏర్పడ్డాయి దానితో రూపాయలు 500 కే ఐడి కార్డు ఇచ్చి ప్రతి నెల 500 ఆన్లైన్ పేపర్ పెట్టిన వాళ్లకు ఇస్తే చాలు మీకు ఒక డేట్ లైన్ ఇచ్చేస్తారు (డేట్ లైన్ అంటే చాలామందికి తెలియదు) ఇచ్చేస్తారు.

మీరు వార్తలు రాయకుండా పర్వాలేదు ప్రతినెల 500 సంస్థకు ఇస్తే చాలు అంటూ పత్రిక విలువలని దిగాజారుస్తున్నారు కొంతమంది దుర్మార్గులు. ఇంకో విషయం వాట్సాప్ వార్తలని కూడా ఎడిట్ చేయలేని దరిద్రులు కూడా ఈరోజు రిపోర్టర్లుగా చలామణి అవడం బాధాకరం.

### ఆర్ ఎన్ ఐ లేకుండా ఆన్లైన్ పేపర్లతో

ఆర్ ఎన్ ఐ (ది రిజిస్టర్ న్యూస్ పేపర్స్ ఆఫ్ ఇండియా) అనుమతులు తప్పనిసరిగా ఉండాలి ఇక్కడ అనుమతులు పొందాలంటే కచ్చితంగా డిగ్రీ పాసై ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించి పూర్తిగా పోలీసుల అనుమతి పొందిన తరువాతనే ఈ ఆర్ ఎన్ ఐ పర్మినెంట్ నెంబర్ కేటాయిస్తారు. కానీ ఆన్లైన్ పేపర్లకు ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు లేకుండానే ఆన్లైన్లో పేపర్లు ఏర్పాటు చేసి ఐడి కార్డులు జారీ చేయడం చట్టపరంగా నేరం వీళ్లపై కేసులు పెడితే శిక్షలు తప్పవని నిపుణులు సూచిస్తున్నారు. ఆన్లైన్ పేపర్లకు రిపోర్టర్లు అంటూ చాలామంది వసూల్ దందా ప్రారంభించారు. గ్రేటర్ హైదరాబాద్ శివారు ప్రాంతాలలో ఈ దందా ఎక్కువ ఉంది.

ఆన్లైన్ పేపర్లకు ఐడి కార్డ్ జారీ చేసే అధికారం ఎవరిచ్చారు. ఆర్ ఎన్ ఐ లేకుండా ఆన్లైన్ పేపర్లకు ఐడి కార్డులు జారీ చేస్తే వాటిని గుర్తించి డిగ్రీ అర్హత గల నిజమైన రిపోర్టర్లు వీళ్ళపై ఫిర్యాదు చేస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయవచ్చు. ఆన్లైన్ పేపర్ నిర్వహించే వ్యక్తులపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే కచ్చితంగా కేసు నమోదు చేసి జైలుకు పంపాల్సిందే అయితే ఈ ఆన్లైన్ పేపర్లు తో పుట్టగొడుగుల్లా రిపోర్టర్లు ఏర్పడి వ్యవస్థలో సమస్యలు అవినీతి అక్రమాలు పట్టించుకోకుండా కేవలం డబ్బు సంపాదన లక్ష్యంగా రిపోర్టర్లుగా చలామణి అవుతూ జర్నలిజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు.

### కనీస విద్యార్హతలు లేకుండా..

ప్రస్తుతం రిపోర్టర్లుగా వ్యవహరిస్తున్న చాలామందికి విద్యార్హతలు ఏమాత్రం లేవు దాదాపు 50% రిపోర్టర్లకు 10వ తరగతి కూడా చదవని వాళ్లు చాలామంది ఉన్నారు. గతంలో అక్రిడేషన్ కార్డులు తీసుకొని రిపోర్టర్లుగా చలామణి అవుతూ చాలామందిని ఇబ్బంది పెడుతున్నారు. ఒక ప్రెస్ మీట్ పెడితే సొంతంగా వార్త రాయలేని వాడు కూడా రిపోర్టర్ అంటూ బెదిరించడం విడ్డూరంగా మారింది. అక్రిడేషన్ కార్డులు జారీ చేసే ముందు డిగ్రీ సర్టిఫికెట్ ఇస్తేనే అక్రిడేషన్ కార్డు జారీ చేస్తే ఈ నకిలీ రిపోర్టర్లు అందరూ ఇంటిదారి పట్టడం జరుగుతుందని ఇలా కొబ్బరి బోండాలు అమ్మేవారు మెకానికులు మేస్త్రి పని చేసేవారు ఆటో డ్రైవర్లు ఇలా పదవ తరగతి కూడా చదవని వారు ఇప్పుడు రిపోర్టర్లుగా చలామణి అవుతూ స్టాపర్ల మంటూ బెదిరిస్తున్నారు. వీళ్లపై వీళ్ళని రిపోర్టర్లుగా నియమించిన పత్రికా యజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దానితో నిజమైన జర్నలిస్టులకు గుర్తింపు లభిస్తుందని కోరుతున్నారు.

# ధర్మారం ఇసుక క్వారీలో భారీ అక్రమాలు

- అదనపు బకెట్లు కు 4 వేలు వసూళ్లు
- లోడుకు 5,000 రూపాయలు వసూళ్లు
- అధికారులు లేకుండానే నేరుగా లోడింగ్
- పట్టించుకోని టీఎస్ఎండిసీ అధికారులు





**వాజేడు (ప్రశ్న న్యూస్)** ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మవరం గోదావరి ఇసుక క్వారీలో భారీ అక్రమాలు చోటుచేసుకుంటున్నాయనీ పలువురు ఆరోపిస్తున్నారు. గోదావరి వరదలు ,భారీ వర్షాలు ధ్రుష్టీ లో ఉంచుకొని, క్వారీల వద్ద టీఎస్ఎం.డి.సీ అధికారులు లేకుండానే రోజుకు 30నుంచి 70 లారీల వరకు ఇసుకను తరలించిపోతున్నారు. ధర్మవరం ఇసుక క్వారీ నుండి చింతూరు పంచాయతీలోని లక్ష్మీపురం ప్రాంతంలో ఒక బినామీ కాంట్రాక్టర్, 60 వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను ధర్మారం ఇసుక క్వారీ నుండి లక్ష్మీపురం కు డప్పింగ్ చేయించుకున్నారు. ప్రధాన ఇసుక మాఫియా కాంట్రాక్టర్ తో చేసుకున్న ఒప్పందం ప్రకారం, తాను కొనుగోలు చేసుకున్న 60 వేలక క్యూబీ క్ మీటర్ల ఇసుకను, గోదావరి వరదలు, భారీ వర్షాలు కారణంగా ఇసుక కు డిమాండ్ వుండటంతో లక్ష్మీపురం నుండి రోజుకు 30 నుండి 70 లారీల వరకు, టీఎస్ ఎస్ఎండిసి అధికారులు క్వారీ వద్ద లేకుండానే బకెట్ కు 2,000 చొప్పున అదనపు బకేట్లు దందా సాగుతున్నదినీ విమర్శలు వినిపిస్తున్నాయి. లారీలను ఇసుక లోడ్ చేసినందుకు 5000 వంతున వసూలు చేస్తున్నారని మూడు బకెట్లు కొనుగోలు చేసిన వారికి 1,000 రూపాయలు రాయితీ ప్రకటిస్తూ ఇసుక మాఫియా ప్రకృతి సంపదలను యదేచ్చగా దోపీడీ చేస్తున్నారు. ఇసుక లోడింగ్ కు గతంలో 3500 వసూలు చేసిన రేసింగ్ కాంట్రాక్టర్లు లారీలు దిగబడితే జేసీ బి లతో నెట్టాలని అనే సాకు చూపించి ఒక్కొక్క లారీ నుండి 5,000 రూపాయలు వరకు వసూలు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.లారీలపై పరధాలు కట్టి, రహదారులపై వచ్చేపోయే ప్రజలపై ఇసుక పడకుండా ఉండేందుకు అధికారుల ఆదేశాలను భేఖార్ తో పరదాలు లేకుండానే ఓవర్ లోడ్ లారీలు తో రహదారు లు ధ్వంసం అవుతున్నాయి లారీలపై పర్దాలు కట్టకుండానే ఓవర్ లోడు తో ప్రధాన రహదారిపై లారీలు పరుగులు తీస్తున్నాయి. దీంతో రహదారిపై వెళ్లే వారి పై వాహనాలపై ఇసుక పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇసుక లారీల పై నుండి ఇసుక చిమ్మి ప్రజలు ఇబ్బందులు పాలవుతున్నారు. అయితే ఇదంతా అధికారుల కను సన్నలలో జరుగుతుందని అసలు టిఎస్ఎండిసి అధికారులు లేకుండానే లోడింగ్ జరుగుతుందని ప్రజలు బాహాటంగా ఆరోపిస్తున్నారు. ఇసుక క్వారి పరిధిలోని గ్రామాల కూలీల ఒప్పందం ప్రకారం, లక్ష్మీపురం ప్రాంతంలో లోడింగ్ అయ్యే లారీలకు ధర్మారం ప్రాంత కూలీలు పర్దాలు కట్టాలని ఒక్కొక్క లారీకి ?1000 లారీ డ్రైవర్లు కూలీలకు పట్టాలు కట్టినందుకు ఇస్తారని ఒప్పందం చేసుకున్నారు. అయితే ఇసుకలోడింగ్ తతంగం అంతా గత వారం రోజులుగా జరుగుతున్న, అధికారులు పట్టించుకోక పోవడం పట్ల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇసుక మాఫియా ప్రభుత్వ ఖజానాకు గండికొడుతూ లారీల నెంబర్ ప్లేట్లను మార్చి ఒకే పర్మిట్ పై టీడీలతో ఇసుక దోపిడీ ఫార్ములాను విధేయతకు నిర్వహిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ములుగు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ధర్మారం ఇసుక ర్యాంపులు లో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలని ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాలని ఈ ప్రాంత ప్రజలు ములుగు జిల్లా కలెక్టర్ ములుగు జిల్లా ఎస్పీ, టీఎస్ఎండిసి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి
- పోరాట యోధుల కలలు సాకారం చేసుకోవాలి
- పీడకలలను మిగిల్చిన దేశ విభజన
- స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిని రాష్ట్రపతి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** దేశం కోసం త్యాగాలు చేసిన వారికి సెల్యూట్ చేస్తున్నానని భారత రాష్ట్రపది ద్రౌపది ముర్ము అన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. పోరాటంలో పాల్గొన్న వారి కలలు సాకారం కావాలన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, బాబాసాహెబ్ అంబేద్కర్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్‌ను గుర్తు చేసుకున్నారు. స్వాత్రంత్య దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె దేశ ప్రజలకు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దేశం స్వాతంత్యం÷-ర కోసం ప్రతి ఒక్క వర్గం పోరాటం చేసిందన్నారు. ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవడం గర్వకారణమని చెప్పారు. ఎందరెందరో సమరయోధుల పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్య్ర సిద్ధించిందని, భగత్ సింగ్, చంద్రశేఖర్, ఆజాద్, సుఖదేవ్ వంటి స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలు నిరుపమానమని రాష్ట్రపతి ఈ సందర్భంగా కొనియాడారు. ఆగస్టు 14వ తేదీన దేశ విభజన నాటి పీడకలను స్మరించుకునే రోజు ఇదని, విభజన సమయంలో వేలాది మంది బలవంతంగా దేశం విడిచివెళ్లారని, అనేక మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నాటి ట్రాజెడీని స్ఫురణకు తెచ్చుకుని, సమష్టిగా బాధిత కుటుంబాలకు బాసటగా నిలవాలని అన్నారు. రాజ్యాంగ విలువలతో భారత్ ముందుకు వెళుతోందని చెప్పారు. ఈ సంవత్సరం ప్రారంభంలో జరిగిన లోక్‌సభ ఎన్నికలు మానవ జాతి చూసిన అతిపెద్ద ఎన్నికల కసరత్తు అని పేర్కొన్నారు. విజయవంతంగా ఎన్నికలను నిర్వహించడం ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య శక్తులను బలోపేతం చేస్తుందన్నారు. ఎన్నికలు శక్తివంతమైన ప్రజాస్వామ్యాన్ని ప్రస్ఫుటం చేశాయని.. ఎన్నికలు సజావుగా నిర్వహించిన ఈసీకి అభినందనలు తెలిపారు. ఎండ వేడిని తట్టుకొని ఓటర్లకు సహకారం అందించిన అధికారులు, భద్రతా సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో త్రివర్ణాన్ని ఆవిష్కరించడం ఉత్కంఠభరితమైన అనుభూతిని కలిగిస్తోందన్నారు. 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని జరుపుకోవడానికి దేశం సిద్ధమవుతున్నందుకు నేను సంతోషిస్తున్నానన్నారు. త్రివర్ణ రంగులజెండా ఎగురవేయడం ఎల్లప్పుడూ మన హృదయాలను పులకింపజేస్తుందన్నారు. దేశవ్యాప్త ఉద్యమంగా జరిగిన స్వాతంత్య పోరాటంలో అన్ని వర్గాలు పాల్గొన్నాయన్నారు. గిరిజనుల్లో తిల్కా మాంఝీ, బిర్సా ముండా, లక్ష్మణ్ నాయక్ తదితరుల త్యాగాలకు ఇప్పుడు ప్రశంసలు దక్కుతున్నాయన్నారు. బిర్సా ముండా జన్మదినాన్ని దేశం జనజాతీయ గౌరవ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. వచ్చే ఏడాది ఆయన 150వ జయంతి వేడుకలు జాతీయ పునరుజ్జీవనానికి ఆయన చేసిన కృషిని మరింత గౌరవించే అవకాశంగా ఉంటుందని పేర్కొన్నారు. దేశం విభజన భయాందోళనలను గుర్తుచేసుకునే రోజు ఆగస్టు 14న విభజన్ విభిషిక స్మృతి దివస్‌ను పాటిస్తున్నదని.. దేశ విభజనతో లక్షలాది మంది వలసల వెళ్లారని, లక్షలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. కేంద్రం సామాజిక న్యాయానికి కేంద్రం అధిక ప్రాధాన్యం ఇస్తుందని.. ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని పేర్కొన్నారు.దేశ గౌరవం, ఐక్యతను చాటే ఈ వేడుక మనకందరికీ గర్వకారణమని అన్నారు. ఆర్థిక, క్రీడా, మౌలిక వసతుల కల్పన తదితర రంగాల్లో దేశం సాధించిన విజయాలను తన ప్రసంగంలో రాష్ట్రపతి ప్రశంసించారు. స్వాతంత్య్ర సమరయోధులకు నివాళిగా కొత్త క్రిమినల్ చట్టాలను ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని రాష్ట్రపతి అన్నారు. ప్రభుత్వ సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ, గత కొన్నేళ్లుగా మౌలిక సదుపాయాల రంగంలో ఎంతో పురోగతి సాధించామని, రోడ్లు, హైవేలు, రైల్వేలు, నౌకాశ్రయాలతో సహా వివిధ రంగాల్లో మౌలిక వసతుల కల్పన కొత్తపుంతలు తొక్కిందని అన్నారు. 2020లో ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానం ఫలితాలను ఇవ్వడం మొదలుపెట్టిందన్నారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా భారతదేశం దూసుకువెళ్తోందన్నారు. రైతులు, కార్మికులు, దూరదృష్టి కలిగిన పాలసీ మేకర్లు, పారిశ్రామిక వేత్తలు, విజనరీ నాయకత్వ కఠోర శ్రమవల్లే ఇది సాకారమవుతోందని ప్రశంసించారు. పారిస్ ఒలింపిక్స్‌లో విజయాలు సాధించిన భారతీయ అథ్లెట్లు, టీ-20 వరల్డ్ కంప్ సాధించిన టీమ్ ఇండియాకు రాష్ట్రపతి తన ప్రసంగంలో అభినందనలు తెలిపారు. ప్రధానమంత్రి ఇన్‌టర్న్‌షిప్ స్కీమ్‌ను రాష్ట్రపతి ప్రశంసించారు. దేశవ్యాప్తంగా కోటి మందికి పైగా యువతకు వర్క్ ఎక్స్‌పీరియన్స్, స్కిల్ డవలప్‌మెంట్‌కు ఈ స్కీమ్ ఉద్దేశించిందని చెప్పారు. మహిళలు సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని, నారీశక్తిని విస్తరించేందుకు నిర్విరామ కృషి చేస్తోందని అన్నారు.

## మహిళల పట్ల ప్రతి ఒక్కరిలోనూ గౌరవం పెరగాలి

- పని ప్రదేశాల్లో వారి రక్షణకు చర్యలు తీసుకుంటాం
- కోల్‌కతా ఘటన సమాజానికి తలవంపులు
- వైద్యుల ఆందోళనకు మద్దతు తెలిపిన మంత్రి సీతక్క



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** కోల్‌కతా హత్యాచార ఘటనకు నిరసనగా గాంధీ ఆస్పత్రిలో వైద్యులకు చేపట్టిన ఆందోళనకు మంత్రి సీతక్క సంఘీభావం ప్రకటించారు. ఓ రోగిని పరామర్శించేందుకు గాంధీ ఆసుపత్రికి వచ్చిన మంత్రి సీతక్క.. మహిళలపై అఘాయిత్యాలను నిలువరించాలని వ్యాఖ్యానించారు. మహిళలు దేవతలతో సమానమని.. ఇప్పుడిప్పుడే మహిళలు బయటకి వస్తున్నారని అన్నారు. ఇలాంటి ఘటనలు మహిళలను మళ్ళీ మధ్య యుగాలకు తీసుకువెళ్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచారం హేయమని.. వైద్యులకు అండగా మేము నిలబడతామన్నారు. తరగతి గదుల నుంచి మహిళలను గౌరవించాలని నేర్పించాలన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా ఉపేక్షించకూడదని వ్యాఖ్యానించారు. మహిళా రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని.. మహిళా భద్రతపై ప్రతి ఒక్కరి ఆలోచన మారాలని, అందుకోసం కృషి చేస్తామన్నారు. డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే మహిళా భద్రతపై కూడా పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు. కఠినమైన చట్టాలను అమలు చేయడంతో పాటు ఇలాంటివి జరగకుండా దీర్ఘకాలిక ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మహిళా భద్రతకు కృషి చేస్తామన్నారు. వైద్యుల భద్రత మనందరి బాధ్యత అంటూ మంత్రి తెలిపారు. బాధితుల కుటుంబాలకు అన్నిరకాలుగా న్యాయం జరగాలన్నారు. పని ప్రదేశాల్లో భద్రత చాలా ముఖ్యమని ఆమె వెల్లడించారు. అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. వైద్యులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెడికోల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి అని డిమాండ్ చేస్తూ గాంధీ లో జూనియర్ డాక్టర్లు నిరసన తెలిపారు. కలకత్తాలో మెడికల్ విద్యార్థి మీద జరిగిన దాడికి కారణం అయిన నిందితులను కఠినంగా శిక్షించాలని.. ఘటనపై సీబీఐ ద్వారా వాస్తవాలను వెలికి తీయాలని డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజ్ లో రెసిడెంట్ డాక్టర్లకు, జూనియర్ డాక్టర్లకు కనీస వసతులు లేవని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలీస్ సిబ్బందితో రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ వార్డులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని..మెడికోలకు ప్రత్యేక రక్షణ చట్టం ఉన్నపటికీ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని వాపోయారు. ఎమ్జర్గ÷న్సీ సేవలు మినహా మిగతా వైద్య సేవలను నిలిపి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వాలు స్పందించే వరకు తమ నిరసన కార్యక్రమాలు ఉంటాయని జూనియర్ డాక్టర్లు తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588